# లలిత కళలలో సత్తా చాటిన గీతం విద్యార్థులు

7వ పేజీ తరువాయి ..

మేనేజ్‌మెంట్ తదితర కోర్సులు అభ్యసించే విద్యార్థులు మైనర్ సబ్జెక్టుగా ఫైన్ అండ్ ఫెర్‌ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగంలో కోర్సుల ప్రవేశానికి విద్యార్థులు చూపుతున్న ఆసక్తి ఏటా పెరుగుతుండటం సంతోషం కలిగిస్తోందని కార్యక్రమ కోర్డినేటర్ డాక్టర్ కె.మాల్యద ఈ సందర్భంగా వెల్లడించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ మరియు సోషల్ సైన్సెస్ విభాగం డైరక్టర్ డాక్టర్ ఎస్.సుష్మారాజ్ మాట్లాడుతూ సంప్రదాయ సంగీతం, నృత్యం పట్ల విద్యార్థులు గీతం అందించే శిక్షణతో చక్కటి ప్రతిభ చాటుతున్నారని అభినందించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన, శాస్త్రీయ సంగీత కచేరీ, చిత్రకళా ప్రదర్శన ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పలువురు నగర ప్రముఖులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సంతృప్తికరమైన పాలన అందించడమే..

7వ పేజీ తరువాయి ..

వర్గాల అవసరాలకు అనుగుణంగా, పెద్ద స్థాయిలో అభివృద్ధి చేయడం సంతోష కరమని పేర్కొన్నారు. అవసరమైతే మరింత విస్తరణ చేపట్టి స్కిల్ డెవలప్ మెంట్ వంటి కార్యక్రమాలకు ఉపయోగపడేలా చేయాలని సూచించారు. ప్రజల భావాలను బాగా అర్థం చేసుకుని పని చేసే ఎమ్మెల్యేలు మనకున్నారని, దానికి అనుగుణంగా ఎం.పిగా తమవంతు అవసరమైన సహకారం అందిస్తామని తెలి పారు. ప్రజల్లో అభివృద్ధిపై ఆశలు పెరగడం మంచి పరిణామమని, అదే నగరాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే దిశగా దోహదపడుతుందని పేర్కొన్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లో పశ్చిమ నియోజకవర్గంలో చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను పూర్తిచేసేం దుకు కట్టుబడి ఉన్నామని మతుకుమిల్లి శ్రీభరత్ స్పష్టం చేశారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ పార్ల మెంట్ సభ్యులు ఇటీవల పార్లమెంటులో అమరావతి అంశంపై తనదైన శైలిలో ప్రస్తావిస్తూ, రాష్ట్ర ప్రయోజ నాల సాధనలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు రాజ ధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించడంలో మన పార్లమెంట్ సభ్యులందరూ ఐక్యంగా కృషి చేయడం అభినందనీయమన్నారు. పార్లమెంట్ సమావేశాల అనం తరం విశాఖకు విచ్చేసిన ఎంపీ శ్రీ భరత్, పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో పాల్గొనడం ఆనందదాయకమని ఎమ్మెల్యే గణబాబు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధిలో విశాఖపట్నం ఎప్పుడూ ముందుంటుందని, అందులో పశ్చిమ నియోజకవర్గం ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు.నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా రైల్వే అండర్ పాసులు, ఎన్ఏడీ ఫ్లైఓవర్, ఎన్ఎస్‌డిఎల్ నుంచి సింహాచలం వరకు రహదారి అభివృద్ధి, కొత్తపాలెం రహదారి విస్తరణ వంటి ముఖ్య ప్రాజెక్టులను వేగవంతంగా ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. త్వరలోనే ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చేలా చర్యలు తీసు కుంటున్నామన్నారు. అదేవిధంగా స్థానిక స్థాయిలో సామాజిక భవనాలు, పార్కులు, ప్లే ఫీల్డ్స్ అభివృద్ధి పనులు నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే గణబాబు వివరించారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా నియోజకవర్గంలో మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా ప్రారంభిస్తామని ఎమ్మెల్యే గణబాబు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ·ూాఖఖీ×ణజ డైరెక్టర్ అంగ ప్రశాంతి, స్థానిక నాయకులు బొడ్డేటి విజయ్, వై తిరుమల రావు, వి చంద్ర శేఖర్, బొమ్మిది రమణ, ప్రసాద్, అరుణ్, దాడి రమేష్, కూటమి ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు మరియు నాయకులు, నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడా గ్యాస్ కొరత లేదు..

7వ పేజీ తరువాయి ..

ఒక్కొక్కరు రెండేసి మూడేసి సిలిండర్లు బుక్ చేసుకుంటూ సకాలంలో గ్యాస్ రావడం లేదని అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని అదంతా వతంతులని ప్రజలు తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల లో గ్యాస్ బుకింగ్ చేసినప్పుడు సెల్ఫోన్‌కు మెసేజ్లు వస్తున్నాయని గ్యాస్ డెలివరీ సమయంలో ఓటీపీలు కూడా మెసేజ్ రూపంలో డీలర్లు పంపిస్తున్నారని అయితే సెల్ఫోన్లోనే మెసేజ్లు ఎక్కువగా వస్తున్నాయని డిలీట్ చేయడంతో ఆ మెసేజ్లు కూడా డిలీట్ చేస్తున్నారని ముఖ్యంగా ఓటీపీలను భద్రపరుచుకోవాలని ఎమ్మెల్యే గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎవరికైనా గ్యాస్ రాకుండా ఇబ్బంది ఉంటే స్థానిక డీలర్లకు తెలియజేయాలని వారిని సంప్రదిస్తే సరియైన సమాచారం ఇస్తారన్నారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ ఎక్కడైనా బ్లాక్ మార్కెట్ సృష్టిస్తున్నారని ప్రజలకు సమాచారం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అంతే తప్ప బ్లాక్ మార్కెట్ చేసే వాళ్ళని ప్రోత్సహించవద్దని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యవేక్షణలో దేశంలోని రాష్ట్రంలో ఎక్కడా గ్యాస్ కొరత లేదన్నారు. డీలర్లు కూడా గ్యాస్ సరఫరా చేసే డెలివరీ బాయ్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రెవెన్యూ అధికారులు కూటమి నాయకులు కూడా ప్రత్యేక దృష్టి పెడతారని ఎక్కడైనా అక్రమంగా గ్యాస్‌ను అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటానని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గానికి సంబంధించిన హెచ్ పి సి ఎల్ కంపెనీకి చెందిన గ్యాస్ డీలర్లు రవి, వర్మ, నవీన్, చందు, ఐఓసికి చెందిన నరసింగరావు, ప్రసాద్ బిపి సిఎల్ కు చెందిన పద్మావతి,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఏసిబి వలలో బొండాపల్లి పంచాయితీ కార్యదర్శి..

7వ పేజీ తరువాయి ..

కార్యదర్శి కాండ్రేకుల లక్ష్మీనారాయణ రూ.30 వేలు ఇవ్వాలని ఇస్తే బిల్లు మంజూరు చేస్తానని డబ్బులు ఇవ్వకపోతే ఎప్పటికి బిల్లు మంజూరు కాదని తెగేసి చెప్పడంతో ఫిర్యాదు దారుడు లంచం ఇవ్వడానికి ఇష్టం లేక ఫిర్యాదు దారుడు విశాఖపట్నం ఎసిబి రమణమూర్తిని ఆశ్రయించారు.దీంతో ఎసిబి డీఎస్పీ రమణ మూర్తి బృందం సభ్యులు పాడేరు డివిజన్ పెదబయలు మండలానికి చెందిన బొండపల్లి పంచాయతీ బూరు గువీధిలో బాధితుని ఇంటికి చేరుకొన్నారు.ముందస్తు పథకం ప్రకారం పంచాయతీ కార్యదర్శి కాండ్రేంగుల లక్ష్మీనారాయణకు రూ.30 వేల లంచం ఇస్తుండగా ఎసిబి అధికారి డిఎస్పి రమణ మూర్తి బృందం రెడ్ హేండెడ్‌గా నిందితుడ్ని కార్యదర్శి పట్టుకొన్నారు. అనంతరం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో చేరుకొని విలేఖరులకు జరిగిన సంఘటనపై ఎసిబి, డి ఎస్పీ బి.రమణ మూర్తి వివరించారు. లంచం తీసుకొంటూ పట్టుబడిన కె.లక్ష్మీనారాయణపై కేసు నమోదు అరెస్ట్ చేసి ఎసిబి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏసిబి దాడుల్లో డిఎస్పి రమణ మూర్తి, ఇన్స్పెక్టర్ హర్షత సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీహరిపురం రెఫరల్ ఆసుపత్రికి 'రోగం'!

గాజువాక,ఏప్రిల్ 8,ప్రభాతవార్త

నగరపాలక సంస్థ పరిధిలోని పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. విశాఖ పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 60వ వార్డు గుల్లలపాలెంలోని జీవీఎంసీ రెఫరల్ ఆసుపత్రి సమస్యల సుడిగుండంలో చిక్కుకుంది. నిర్వహణ లోపం, అధికారుల నిర్లక్ష్యం తోడై నిరుపేదలకు అందాల్సిన వైద్యం అందని ద్రాక్షలా మారింది. బుధవారం ఈ ఆసుపత్రిని జోన్-6 నూతన ఏఎంహెచ్ఓ డాక్టర్ హర్ష సందర్శించి, ఆసుపత్రి దుస్థితిపై ఆరా తీశారు.

## లక్షన్నర జనాభా.. అరకొర సేవలు!

పారిశ్రామిక ప్రాంతమైన ఈ పరిసరాల్లోని ఏడు వార్డులకు ఈ ఆసుపత్రియే ప్రధాన దిక్కు. సుమారు లక్షన్నర మంది జనాభా, ముఖ్యంగా వలస కార్మికులు, పేదలు చిన్న అనారోగ్యం వచ్చినా ఇక్కడికే వస్తుం టారు. అయితే, గత నిర్వాహకుల కాలపరిమితి ముగియడంతో ప్రస్తుతం ఆసుపత్రి నిర్వహణ గాలిలో దీపమైంది. కనీసం జ్వరం, బీపీ, షుగర్ వంటి సాధారణ వ్యాధులకు కూడా మందులు లేకపోవడంతో రోగులు అల్లాడిపోతున్నారు. కుక్కకాటుకు వ్యాక్సిన్ కూడా అందుబాటులో లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ప్రభుత్వ వైద్యం అందక పేదలు చేసేదేమీ లేక ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి వేలకు వేలు గుమ్మరించుకుంటున్నారు.

## సిబ్బందికి 'వేతన' కష్టం...

ఆసుపత్రిలో రోగుల బాధలు ఒకెత్తయితే, అక్కడ పనిచేస్తున్న సిబ్బంది గోస వర్ణనాతీతం. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న 17 మంది సిబ్బందికి గత ఏడు నెలలుగా వేతనాలు అందడం లేదు. నెలకు రూ.2.60 లక్షల చొప్పున సుమారు రూ.18.20 లక్షల బకాయిలు పేరుకుపోయాయి. అటు జీతాల్లేక, ఇటు కుటుంబ పోషణ భారమై సిబ్బంది తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడు నెలలుగా ఒక్క పైసా రాకపోయినా, బాధ్యతతో పనిచేస్తున్న తమను అధికారులు పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు.

## కమిషనర్ గారూ.. చూడండి!

గతంలో పలువురు అధికారులు, కమిషనర్లు వచ్చి వెళ్లినా పరిస్థితిలో మార్పు రాలేదని స్థానికులు మండి పడుతున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ ప్రత్యేక చొరవ చూపి ఆసుపత్రికి పూర్తిస్థాయి మందులు సరఫరా చేయాలని, సిబ్బంది బకాయిలను వెంటనే విడుదల చేయాలని స్థానిక ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# విశాఖపట్నంలో గంటా ఇంటి వద్ద చోళ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభం

పద్మనాభం, ఏప్రిల్ 8,ప్రభాతవార్త



విశాఖపట్నంలో ఉన్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తమ ఇంటివద్ద వ్యవసాయ అధికారులు బుధవారం ఏర్పా టు చేసిన చోళ్లు కొనుగోలు కేంద్రంను గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన క్వింటా మద్దతు ధర 4886 రూపాయ లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రబీ సీజనులో నియోజకవర్గంలో 700 ఎకరాలలో సాగుచేసిన చోడిపంట 3566 క్వింటాళ్లు దిగుబడి రావచ్చునని వ్యవసాయ అధికారులు అచట అంచనా వేసారన్నారు. గ్రామాలలో ఉన్న రైతు సేవా కేంద్రాలలో చోళ్లు అమ్ముకొనే ఏర్పాట్లు చేసారన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ రామస్వామినాయుడు, నాయకులు దాము,కృష్ణంరాజు,ఎర్రిబాబు,సత్యారావు, రామరాజు, నాగేష్,మహంతి శ్రీను,ఎండిఒ నగేష్, పాల్గొన్నారు.

# గిరిజనులు సేకరించే అటవీ ఉత్పత్తులకు ..

విశాఖపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:

గిరిజన రైతులు సేకరించే అటవీ ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తులకు సరైన ధరలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సంధ్యారాణి అధికారులకు సూచించారు. బుధవారం నగరంలో అటవీ ఉత్పత్తుల సేకరణ, మార్కెటింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు, డి.ఆర్. డిపోలు సమర్థంగా పనిచేయాలని ఆదేశించారు. గిరిజనుల వద్ద కొనుగోలు చేసిన వస్తువులకు ఆన్ లైన్ ద్వారా డబ్బులు జమ చేయాలని, అప్పుడే పారదర్శకత పెరుగుతుందని సూచించారు. సీఎం చంద్రబాబు వల్లే కాఫీ కి మంచి బ్రాండ్ వచ్చిందని, కాఫీ కొనుగోలు పెంచి రైతులను ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా జీసీసీలో పనిచేస్తున్న 33 మంది సేల్స్ మెన్‌లకు జూనియర్ అసిస్టెంట్‌లుగా ప్రమోషన్లు మంజూరు చేశారు. గిరిజన రైతులకు ఆర్థిక భద్రత, మార్కెట్ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. గిరిజన కుటుంబాల ఆదాయాన్ని పెంచే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్, ఎండి శోభిక, అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# అడవివరం శొంఠ్యాం రహదారిలో ..

7వ పేజీ తరువాయి ..

పనులు శరవేగంతో జరుగుతున్నాయనీ, ఈ రహదారి అభివృద్ధి ప్రాంతంలో అటవీ శాఖకు చెందిన సుమారు 17.00 ఎకరాల భూమి ఉన్నట్లు గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇక్కడ పనులను చేపట్టడానికి పలు అవాంతరాలు ఎదురవుతున్న దృష్ట్యా తమరు చొరవ తీసుకొని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నిర్దేశించిన సమయానికి పనులను పూర్తి చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తమరికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వీఎంఆర్డిఏ ముఖ్య ఇంజనీర్ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు

7వ పేజీ తరువాయి ..

ప్రకాశిస్తూ నిలవాలి ప్రతీ రంగంలో నాయకులుగా ఏయూ విద్యార్థులు ఎదగాలని, విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు . ఏయూ ప్రాంగణం ఒక క్యాంపస్ మాత్రమే కాదు, విలువలతో దేశ నిర్మాణంలో సైతం ముఖ్య భూమిక పోషించిందని, శతాబ్ద కాలాన్ని పూర్తిచేసుకున్న భారతీయ వారసత్వ సంపదకు నిదర్శనంగా నేడు ఏయు నిలిచిందని అన్నారు. వివిధ రంగాలలో సమాజాన్ని ముందు నిలిపే నాయకులుగా ఎందరో ఏయూ నుండి ఎదిగారు అని పేర్కొన్నారు . అటువంటి వ్యక్తులుగా మీరుకుడా ఎదగాలని అన్నారు. ఆంధ్రవిశ్వకళాపరిషత్ చిహ్నం చూసినపుడు నాకు దీని అర్థం తెలుసుకున్నపుడు దాని వెనుకున్న అంశాలు ఎంతో ప్రత్యేకంగా నిలిచాయని ఆయన తెలియజేశారు. మీ ప్రేమ అభిమానం కోరుకుంటే వచ్చేవి కావు అని యువతరం మనసుల్లో అనేక ప్రశ్నలు ఉంటాయి విద్యార్థుల ప్రశ్నలు ఎంతో స్వచ్ఛంగా గుండె లోతుల్లోంచి వారు ప్రశ్నలు సంధిస్తారు అని చెప్పారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడాలంటే ఒక పెద్ద సాహసంగా నేను భావిస్తాను పుస్తకాలతో కుస్తీపట్టే మీతో మాట్లాడాలంటే చాలా ఆలోచించాలి అన్నారు. విద్యార్థుల దగ్గర నటిస్తే కుదరదు, అందుకే నేను మనసునే ఉపయోగిస్తాను అంటూ విద్యార్థులతో తన అనుభవాలను తెలిపారు. భగవంతుడు నాకు ఇక్కడ చదువుకునే అవకాశం ఇవ్వలేదు కానీ మిమ్మల్ని ఈ విధంగా కలిసే అవకాశం మాత్రం ఇచ్చారు అని తెలిపారు. తన స్నేహితుడు ఏయూ పూర్వ విద్యార్థి త్రివిక్రమ్ శ్రీనివాస్ ఇక్కడే ఎమ్మెస్సీ న్యూక్లియర్ ఫిజిక్స్ చదివి ఇక్కడ ఆచార్యులు ఎంత గొప్పవారు అనే విషయాలు ఆయన నుంచి తెలుసుకున్నాను అని అన్నారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలలో పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను అని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక విశ్వవిద్యాలయాలు ఉన్నప్పటికీ తరాలుగా అనేక తరాలను తీర్చిద్దుతున్న విశ్వవిద్యాలయంగా నేడు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉండటం ఒక గొప్పవిషయం అని అన్నారు. మీ ధ్యేయం సమాజ సేవ కావాలి. మీ జ్ఞానం మీ కోసమే కాకుండా, సమాజానికి దేశానికి ఉపయుక్తంగా నిలవాలి అని చూపించారు. భారత్ స్వయం సంవృద్ధి దిశగా ననడుస్తుందని రాష్ట్రం ఎడ్యుకేషన్, ఎంపవర్‌మెంట్, ఇన్నోవేషన్ దిశగా అడుగులు వేస్తోంది తెలిపారు. మన ఆలోచనలు, విలువలు, చర్యలే నిర్ణయిస్తాయి. మీ విజ్ఞానం, ఆలోచనలు, ఇవన్నీ ఒక పరిష్కార మార్గాలను రూపొందించాలి. మీ కృషి అర్థవంతమైన పరిష్కారాలను అందించాలి అని తెలిపారు. సమాజానికి, దేశానికి ఉపయుక్తంగా నిలవాలి. స్నేహితులు, తల్లదండ్రులు మీ గురించి గర్వంగా చెప్పుకునే విధంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. బలమైన నమ్మకంతో కలలు కనండి. నిరంతర కృషి, నిబద్ధతతో నాయకత్వాన్ని వహించండి. భావితరమే నన్ను రాజకీయాల దిశగా నడపించింది అని చెప్పారు. విశ్వవిద్యాలయాలు, మనమంతా పనిచేసిది భావితరాలకోసమేనన్నారు. శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలను విద్యార్థులకు అందజేశారు. శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ తెలిపారు. గడచిన 11 నెలలుగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. టెక్నికల్, కల్చరల్, అవుట్‌రీచ్ విభాగాలు నిర్వహించిన కార్యక్రమాలను తెలియజేశారు. ప్రధానంగా అవుట్‌రీచ్‌లో భాగంగా గ్రామీన ప్రాంతాలలో విద్యార్థులను ఉన్నత విద్య దిశగా నడిపించే విధంగా స్ఫూర్తిని నింపే కార్యక్రమాలను పాడేరు, పార్వతీపురం ప్రాంతాలలో నిర్వహించామన్నారు. కల్చరల్ ఫెస్టివల్ చైర్మన్ ఆచార్య ఎన్.విజయ్ మోహన్ మాట్లాడుతూ ఎంత ఎదిగినా ఒదిగి ఉండే తత్వం ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ సొంతమన్నారు. ఆయనతో ఇటీవల కలిసిన సందర్భం గుర్తుచేసుకుంటూ, ఉపముఖ్యమంత్రి వ్యక్తిత్వాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఉపముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు....

కార్యక్రమంలో భాగంగా ముందుగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థుల నృత్యాలు ఎంతగానో ఆకట్టు కున్నాయి. కార్యక్రమానికి సాయంత్రం నుంచి పెద్దసంఖ్యలో విద్యార్థులు ప్రాంగణానికి చేరుకున్నారు. వారి అభిమానం, వెలకట్టలేని ప్రేమాభిమానాలు కనిపించాయి. వేదికపై ప్రదర్శించిన వివిధ గీతాలకు విద్యార్థినులు నృత్యాలు చేస్తూ కనిపించారు. సాయంత్రం నుంచి వాతావరణం కూడా చల్లబడింది. దీనితో ఆహ్లాదకర వాతావరణంలో ఫెస్ట్ కార్యక్రమాలు ఉత్సాహభరితంగా సాగాయి. ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం యువత కేరింతలో హోరెత్తింది. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ఫెస్ట్ కో చైర్మన్ ఆచార్య ఏ.పల్లవి, కన్వీనర్లు ఆచార్య ఎన్.ఎం యుగంధర్, సి.హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు, శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు, విజయ్ కుమార్, వీఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, అభిషిక్త్ కిషోర్ పాల్గొన్నారు.

# జీవీఎంసీ "వేస్ట్ టు వండర్" ఛాంపియన్‌షిప్ పోటీలు

**పనికిరాని స్క్రాప్ వస్తువులతో నగరానికి వన్నె తెచ్చేలా కళాఖండాలు తయారు చేసే వారికి అద్భుత అవకాశం-కళాఖండాలను జీవీఎంసీ కి అందించేందుకు ఆఖరి తేది ఈ నెల 24-అన్ని జోన్లలో పోటీలు నిర్వహణ... రూ.22.50 లక్షలు నగదు బహుమతులు-అద్భుత కళాఖండాలను సృష్టించేందుకు నగర సృజనాత్మకులు అన్ని జీవీఎంసీ జోన్లలో పాల్గొనవచ్చునని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పిలుపు**

విశాఖపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:



స్వచ్ఛ సర్వేక్షన్ 2025-26 లో జీవీఎంసీ చేపట్టిన సృజనాత్మక కార్యాచరణలో భాగంగా "వేస్ట్ టు వండర్" ఛాంపియన్‌షిప్ పోటీలు దేశంలోనే జీవీఎంసీ మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్నదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగరంలో వున్న వెల్డింగ్ షాపులు, ఫ్యాబ్రికేషన్ యూనిట్లు, స్వతంత్ర మెటల్ ఆర్టిస్టులు పనికిరాని స్క్రాప్ వస్తువులతో నగరానికి వన్నె తెచ్చేలా కళాఖండాలను తయారు చేసేవారికి అద్భుత అవకాశమని, అద్భుత కళాఖండాలను సృష్టించేందుకు నగర సృజనాత్మకులు అన్ని జోన్లలో అధిక సంఖ్యలో పాల్గొని, సృష్టించిన కళాఖండాలను 2026 ఏప్రిల్ 24వ తేదీలోగా జీవీఎంసీ కి అందించాలని, ప్రతి జోన్లో ప్రథమ బహుమతి గా ఒక లక్ష, ద్వితీయ బహుమతి 50 వేలు, తృతీయ బహుమతి 25 వేలరూపాయలు, 10 ప్రోత్సాహక బహుమతులు (ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు చొప్పున) మొత్తంగా అన్ని జోన్లలో 22 లక్షల 50 రూపాయల నగదు బహుమతులను గెలుచుకోవాలని తెలిపారు. పనికిరాని స్క్రాప్ వస్తువులను సృజనాత్మకంగా వినియోగించి కళాఖండాలుగా మలచడం ద్వారా నగర సౌందర్యాన్ని పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడడం ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. విశాఖపట్నం లో గల వెల్డింగ్ షాపులు, మెటల్ ఫ్యాబ్రికేటర్లు, స్వతంత్ర మెటల్ కళాకారులు ఈ పోటీలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా బ్రాండ్ వైజాగ్, గ్రీన్ వైజాగ్ నిర్మాణంలో భాగస్వాములు కావచ్చునన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నగర పర్యావరణ పరిరక్షణతో పాటు సృజనాత్మకతకు ప్రోత్సాహం లభిస్తుందని, విశాఖ నగరాన్ని మరింత అందంగా తీర్చిదిద్దడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అర్హులైన వారందరూ ముందుకు రావాలని జీవీఎంసీ విజ్ఞప్తి చేస్తుందని కమిషనర్ తెలిపారు.

# వేసవి తాపానికి ప్రజలకు రక్షణ దిశగా కార్యచరణ

**-జీవీఎంసీ అన్ని జోన్ల పరిధిలో 198 చలివేంద్రాలు, 52 గ్రీన్ షెల్టర్లు ఏర్పాటుకు చర్యలు :జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్లనయ్య**

విశాఖపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



జీవీఎంసీలో వున్న 10 జోన్లలో 198 చలివేంద్రాలు, 52 గ్రీన్ షెల్టర్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని జివిఎంసి అదనపు కమిషనర్ పి. నల్లనయ్య పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు జీవీఎంసీ సమావేశ మందిరంలో హీట్ వేవ్స్ యాక్షన్ ప్లాన్ పై జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యు సి డి) , కార్యదర్శి బి.వి. రమణ, మంచినీటి విభాగం పర్యవేక్షక ఇంజనీర్ ఏడుకొండలు, జోనల్ కమిషనర్లు, ఎస్ ఆర్ యు టీమ్ సభ్యులు, నివాసిత సంక్షేమ సంఘాలు, ఎన్జీవో లు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వడగాలులను ఎదుర్కొనేందుకు, వేసవి తాపానికి ప్రజలు గురి కాకుండా తగిన జాగ్రత్తలు పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి సంవత్సరం వేసవి తీవ్రత పెరుగుతుందని వృద్ధులు, పిల్లలు ,అనారోగ్య సమస్యలతో ఉన్నవారు అత్యవసరమైతే తప్ప వేసవికాలంలో బయటకు రావద్దని సూచించారు. ఇందుకు అన్ని మాధ్యమాల ద్వారా ప్రజలలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. నగరంలో 198 చలివేంద్రాలు, 52 గ్రీన్ షెల్టర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని జీవీఎంసీ ఏర్పాటుచేసిన చలివేంద్రాలలో తాగునీరుతోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు. అందరు జోనల్ కమిషనర్లు, సహాయక వైద్యాధికారులు, నీటి సరఫరా విభాగం ఇంజనీర్లు,జె ఆర్ నగర్ నివాసిత సంక్షేమ సంఘం ప్రతినిధులు కె . ఎస్.ఆర్.మూర్తి, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ డి.ఎస్. ఆనంద్, గ్రీన్ క్లైమేట్ ఆర్గనైజేషన్ ప్రతినిధి జేవి రత్నం, పలు స్వచ్ఛంద సంస్థ లు, నివాసిత సంక్షేమ సంఘాలు పాల్గొన్నారు.

# దైవాన్ని చేరువ చేసే మార్గమే సంగీతం : పద్మభూషణ్ టి.ఎన్ శేషగోపాలన్

విశాఖపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



దైవాన్ని చేరువ చేసేమార్గమే సంగీతమని పద్మవిభూషణ్, సంగీత కళా నిధి, సంగీత కళా విభూషణ్ మధురై టి.ఎన్ శేషగోపాలన్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం సంగీత, నృత్య విభాగం ఆధ్వర్యంలో శతాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న మూడు రోజుల జాతీయ సంగీత,నృత్య కార్యశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సంగీత జ్ఞానం లేని వారు సైతం సంగీతాన్ని ఆస్వాదించడం మనం చూస్తామన్నారు.సంగీత శాస్త్ర జ్ఞానం ముక్తికి సాధనమన్నారు. సంగీత, నృత్య కోర్సులను అందిస్తున్న ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని అభినందించారు. కళలకు ప్రోత్సాహం అందిస్తూ ఇటువంటి కోర్సులను అందించడం ఎంతో ముదావహమన్నారు. గురువు బోధన చేసే విధానంతో పాటు, అతని ప్రవర్తన సైతం శిశ్యులను ప్రభావితం చేస్తుందన్నారు. ఆచార్యులు నేర్పిన అంశాలను శ్రద్ధగా నేర్చుకోవడం, సాధన చేయడం వలన మెరుగైన ప్రగతి సాధ్యపడుతుందన్నారు. విశ్వవిద్యాలయం తరపున మధురై శేషగోపాలన్‌ను సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ప్రతిభ కలిగిన విద్యార్థులు ఉన్నారన్నారు. ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జాలాది రవి, సంగీత-నృత్య విభాగాధిపతి ఆచార్య కె.సరస్వతి విద్యార్థి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు దన్నుగా ప్రభుత్వం

**వ్యవసాయానికి రూ.53 వేల కోట్లు: గంటా**



ఆనందపురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, బడ్జెట్ లో వారి కోసం రూ. 53 వేల కోట్లు కేటాయించామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో బుధవారం చోడి (రాగులు) పంట కొనుగోలు కార్యక్రమంలో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు సూచించినట్టు ప్రత్యా మ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలన్నారు. ఎకరంలో రూ. 15 వేలతో చోడి పంట వేసిన రైతుకు రూ. 43 వేల ఆదాయం రావడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో 637 ఎకరాల్లో వేస్తున్న చోడి పంట ద్వారా 3,370 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, ప్రభుత్వం దీన్ని కొనుగోలు చేసి విద్యార్థులకు అందిస్తున్న రాగి జావ కోసం పంపిస్తోందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. చోడి పంటకు ఇచ్చే మద్దతు ధరను రూ.500 వరకు ప్రభుత్వం పెంచిందని చెప్పారు. ఈ సందర్భంగా పాడిపంటలు సంచికను గంటా ఆవిష్కరించారు. వ్యవసాయ శాఖ ఏడీ విజయ్ ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, జడ్పీటీసీ గాడు వెంకటప్పడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, కోరాడ రమణ, సత్య వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, No 15329686A Hav Narasimha reddy Saragada, 10 Engr Regt, residing at 8-63-125, Chillapeta, Bheemuni patnam-Tk, Visakhapatnam, A.P State, PIN-531163, I have changed my mother Name & Date of birth from SURYAKALA to **SARAGADA SURYAKALA** also correction date of birth from 01 Jul 1967 to 01 Jan 1966 as per Aadhar Card vide Affidavit No DG682844 sworn before Advocate & Notary Santharatnam, Visakhapatnam on 02 Apr 2026.
(Ro.No.761)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, DAKAMARRI SRINIVASA RAO S/O DAKAMARRI CHANDRAYYA, previously called DAKAMARRI SRINIVAS RAO R/O 15-15-31, BUDHAVARAPU GARDENS, MAHARANIPETA, VISAKHAPATNAM, now changed my name from DAKAMARRI SRINIVAS RAO to DAKAMARRI SRINIVASA RAO. Henceforth I will be called as DAKAMARRI SRINIVASA RAO for all purposes.
(Ro.No.879)

★ I, TARRA RAJA MOHAN RAO S/O TARRA APPA RAO, previously called TARRA RAJA MOHANA RAO R/O 201, DWARAKA MURALI APTS., MURALINAGAR, VISAKHAPATNAM, now changed my name from TARRA RAJA MOHANA RAO to TARRA RAJA MOHAN RAO. Henceforth I will be called as TARRA RAJA MOHAN RAO for all purposes.
(Ro.No. 880)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

यूनियन बैंक యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఎ.యు. క్యాంపస్ బ్రాంచ్ (10561)
దత్ ఐలాండ్ వెనుకవైపు, సిరిపురం, విశాఖపట్నం జిల్లా - 530003.
ఫోన్ నెం. 9491646748: ఇమెయిల్: ubin0810568@unionbankofindia.bank.in

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
[సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(1)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54/2002) ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **02.02.2026వ తేదీన** జారీచేసిన డిమాండ్ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 25,84,144.50/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల ఎనభై నాలుగు వేల నూట నలభై నాలుగు రూపాయల మరియు యాభై పైసలు మాత్రమే)** + వసూలు చేయని వడ్డీ మరియు ఖర్చులు కలిపి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు/హామీదారులు: **శ్రీ నందిమండలం రఘుపతి రాజు, శ్రీ నందిమండలం కిరీటి రాజు మరియు శ్రీమతి నిర్మల నందిమండలం** వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **06.04.2026వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు / హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** ఎ.యు. క్యాంపస్ బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 25,84,144.50/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల ఎనభై నాలుగు వేల నూట నలభై నాలుగు రూపాయలు మరియు యాభై పైసలు మాత్రమే)** + వసూలు చేయని వడ్డీ మరియు ఖర్చులు, వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

స్థిరాస్తుల వివరములు:

ప్రైమరీ సెక్యూరిటీ-1: **(జాయింట్ యస్ఆర్ఓ విశాఖపట్నం, డాక్యుమెంట్ నెం. 745/2010, శ్రీ నందిమండలం రఘుపతి రాజు మరియు శ్రీ నందిమండలం కిరీటి రాజు గారికి చెందిన ఆస్తి)** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ పరిధి, మద్దిలపాలెం గ్రామం, సర్వే నెం. 29 లో మొత్తం 300 చ॥గ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు స్థలం 30 చ॥గ॥ లేదా 25.08 చ॥మీ॥ల వాటాతో "శ్రీ కృష్ణ కుటీర్" మూడవ అంతస్తులోని 1300 చ॥అ॥ల (ఉమ్మడి ఏరియాతో) డోర్ నెం. 55-7-19/1/9, తో ఫ్లాట్ నెం. టి-1 మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లోని 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ కలదు. **భూమికి హద్దులు: తూర్పు:** మున్సిపల్ కార్పొరేషన్ డోబీఖానా, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** ఉమా మహేశ్వరి యొక్క ఆస్తి, **ఉత్తరం:** రోడ్డు. **మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. టి-1 హద్దులు: తూర్పు:** బహిరంగ ప్రదేశం, **దక్షిణం:** బహిరంగ ప్రదేశం, **పడమర:** బహిరంగ ప్రదేశం, **ఉత్తరం:** బహిరంగ ప్రదేశం మరియు మెట్లు.

ప్రైమరీ సెక్యూరిటీ-2: **(జాయింట్ యస్ఆర్ఓ విశాఖపట్నం, డాక్యుమెంట్ నెం. 746/2010, శ్రీ నందిమండలం రఘుపతి రాజు మరియు శ్రీమతి నిర్మల నందిమండలం గారికి చెందిన ఆస్తి)** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ పరిధి, మద్దిలపాలెం గ్రామం, సర్వే నెం. 29 లో మొత్తం 300 చ॥గ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు స్థలం 30 చ॥గ॥ లేదా 25.08 చ॥మీ॥ల వాటాతో "శ్రీ కృష్ణ కుటీర్" మూడవ అంతస్తులోని 1300 చ॥అ॥ల (ఉమ్మడి ఏరియాతో) డోర్ నెం. 55-7-19/1/9 తో ఫ్లాట్ నెం. టి-2 మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లోని 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ కలదు. **భూమికి హద్దులు: తూర్పు:** మున్సిపల్ కార్పొరేషన్ డోబీఖానా, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** ఉమా మహేశ్వరి యొక్క ఆస్తి, **ఉత్తరం:** రోడ్డు. **మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. టి-2 హద్దులు: తూర్పు:** బహిరంగ ప్రదేశం, **దక్షిణం:** మెట్లు, **పడమర:** బహిరంగ ప్రదేశం, **ఉత్తరం:** బహిరంగ ప్రదేశం.

తేది : 06.04.2026
ప్రదేశం: విశాఖపట్నం

సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## ఉక్కుపై 'వివక్ష'.. విశ్రాంతి ఉద్యోగులపై 'భీమా' వాత!

### రూ 1,300 ప్రీమియంను రూ 8,512కు పెంచడం దారుణం -ఉక్కును నిర్వీర్యం చేసేందుకే కూటమి కుట్రలు -మాజీ మంత్రి బాలరాజు, మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ధ్వజం



గాజువాక,ఏప్రిల్ 9,ప్రభాతవార్త

విశాఖ ఉక్కు విశ్రాంతి ఉద్యోగుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాయని మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి నిప్పులు చెరిగారు. గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉక్కు విశ్రాంతి ఉద్యోగుల నూతన ఆరోగ్య భీమా పెంపును తీవ్రంగా అక్షేపిస్తూ, ఇది ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేసే చర్య అని మండిపడ్డారు. వందల్లో ఉన్న ఆరోగ్య భీమాను వేలల్లోకి పెంచి విశ్రాంతి ఉద్యోగుల నడ్డి విరుస్తున్నారని బాలరాజు విమర్శించారు. గతంలో రూ 1,300 ఉన్న ప్రీమియంను ఏకంగా రూ.8,512కి పెంచడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ప్రశ్నిం చారు. చాలీచాలని పెన్షన్‌తో జీవితం గడుపుతున్న వారికి అండగా ఉండాల్సింది పోయి, యాజమాన్యం ఇలా భారం మోపడం వారి పట్ల చూపిస్తున్న వివక్షకు నిదర్శనమని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 6 వేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించడం, 3 వేల మందిని వీఆర్ఎస్ పేరిట సాగనంపడం దుర్మార్గమన్నారు. స్టీల్ ప్లాంట్ భూములను బినామీలకు కట్టబెట్టేందుకు 'రియల్' ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ.. గతంలో తాము అసెంబ్లీ తీర్మానాలు, పాదయాత్రల ద్వారా ప్రైవేటీకరణను అడ్డుకున్నామని, అయితే ప్రస్తుత ప్రభుత్వం ప్లాంట్‌ను లోలోపల నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. ఉక్కు ఉద్యోగులకు, వారి కుటుంబాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఉద్యోగ సంఘాలు చేసే ప్రతి పోరాటంలోనూ భాగస్వాములమవుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాయకులు మార్దుపూడి పరదేశీ, గొందేశీ మహేశ్వర రెడ్డి, గంట్యాడ గురుమూర్తి, మంత్రి శంకర్ నారాయణ, సంపంగి ఈశ్వర్ రావు, పిట్టా రెడ్డి, గొందేశీ శ్రీనివాస్ రెడ్డి, గంగులూరి రోజారాణి, ఎన్నేటి రమణ పాల్గొన్నారు.

## ఎస్సై పదోన్నతి పరీక్షలు పూర్తి

### 45 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలకు అవుట్‌డోర్-ప్రాక్టికల్ పరీక్షలు

(విశాఖక్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ రేంజ్ పరిధిలోని జిల్లాలకు చెందిన హెడ్‌కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలకు నిర్వహించిన ఎస్సై పదోన్నతి ఎంపిక పరీక్షలు బుధవారం విజయవంతంగా ముగిశాయి. కైలాసగిరిలోని జిల్లా ఆర్మ్ రిజర్వ్ మైదానంలో రెండు రోజులుగా జరిగిన ఈ పరీక్షలను విశాఖ రేంజ్ ఐజీ గోపినాథ్ జట్టి పర్యవేక్షించారు.మొదటి రోజు వ్రాత పరీక్ష పూర్తి చేసుకున్న 45 మంది అభ్యర్థులకు రెండో రోజు అవుట్‌డోర్, ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం సిటీ, అనకాపల్లి జిల్లాలకు చెందిన అభ్యర్థులు పాల్గొన్నారు.డ్రిల్ ప్రదర్శనతో పాటు వివిధ రకాల ఆయుధాలను అమర్చడం, వాటి వినియోగంపై నైపుణ్యాన్ని పరిశీలించారు. నేరస్థల పరిశీలనలో సాక్ష్యాధారాల సేకరణ, వేలిముద్రలు, పాదముద్రల భద్రపరిచే విధానాలపై ప్రత్యక్ష పరీక్ష నిర్వహించారు.అభ్యర్థుల నిర్ణయ సామర్థ్యం, చట్టాలపై అవగాహనను మౌఖిక పరీక్ష ద్వారా అంచనా వేశారు. కొత్తగా అమల్లోకి వచ్చిన మూడు చట్టాలపై ప్రశ్నలు అడిగారు.ఈ సందర్భంగా ఐజీ గోపినాథ్ జట్టి మాట్లాడుతూ, పదోన్నతి అనేది హోదా పెరగడం మాత్రమే కాక బాధ్యత పెరగడమని, నూతన చట్టాలపై అవగాహన అత్యవసరమని పేర్కొన్నారు. పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన వారిని త్వరలో ఎస్సై శిక్షణకు ఎంపిక చేస్తామని అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా, 16వ బెటాలియన్ కమాండెంట్ అరుణ్ బోస్ తెలిపారు.

## పట్టాల భూములకు హద్దులు వేయాలి

### -బిజెపి జనతా వారధి ద్వారా వినతులు- కేఎన్ఆర్ హామీ



గాజువాక,ఏప్రిల్ 8,ప్రభాతవార్త

మండలంలోని ఫకీర్తకియా రెవెన్యూ గ్రామం సర్వే నంబర్లు 102/1, 2లో 1995లో ఇల్లు లేని పేదలకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసినప్పటికీ, ఇప్పటివరకు స్థలాలకు హద్దులు నిర్ణయించకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై వనజా, సింహాచలం తదితర బాధితులు బిజెపి 'జనతా వారధి' కార్యక్రమం ద్వారా వినతిపత్రాన్ని మండల అధ్యక్షుడు చేబ్రోలు అశోక్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కన్వీనర్, రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్)కు సమర్పించారు.వెంటనే స్పందించిన కేఎన్ఆర్ అశోక్‌తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. సమస్యను పార్టీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో చర్చించి అధికారుల ద్వారా త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.బాధితులు సింహాచలం, జయసుధ, రమనమ్మ, రామకృష్ణ, బానుమతి తదితరులు బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## 2.39 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం

### అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాం: ఎంపీ భరత్

గోపాలపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



సంక్షేమంతో పాటు అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎం శ్రీ భరత్ వ్యాఖ్యానించారు. బుధవారం ఆయన పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ గణబాబుతో కలిసి 2.39 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయంలో చోరీ

గోపాలపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

స్థానిక బుచ్చిరాజుపాలెంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయంలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. ప్రధాన ద్వారం తలుపుల తాళాలను తెరిచిన ఆగంతకులు హుండీ తలుపులను బద్దలు కొట్టి దానిలోని నగదును కాజేసినట్టుగా గుర్తించారు. దీనిపై ఫిర్యాదు అందుకున్న ఎయిర్పోర్ట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాలలో ఇద్దరు వ్యక్తులు ఈ చోరీకి పాల్పడినట్టుగా గుర్తించారు. గతంలో కూడా ఇదే ఆలయంలో పలుమార్లు చోరీలు జరగడం గమనార్హం..

## ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఉక్కుపాదం

### - మంగళవారం ఒక్కరోజే 2,421 ఈ-చలాన్లు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




నగరంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తున్న వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. మంగళవారం నగరంలోని పలు ప్రధాన కూడళ్లలో నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 2,421 ఈ-చలాన్లు విధించారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన వారిపైనే అత్యధిక కేసులు నమోదయ్యాయి. హెల్మెట్ లేకుండా ప్రయాణించిన 1,154 మందిపై కేసులు నమోదు చేయగా, వెనుక కూర్చున్న పిలియన్ రైడర్లు హెల్మెట్ ధరించకపోవడంతో 210 మందిపై చలాన్లు వేశారు. ట్రిబుల్ రైడింగ్‌కు పాల్పడిన 68 మందిని గుర్తించారు.అధిక వేగంతో వాహనాలు నడిపిన వారిపై ఇంటర్‌సెప్టర్ వాహనాల ద్వారా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి 290 కేసులు నమోదు చేశారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసిన 19 మందిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 8 మందిపై, మైనర్ డ్రైవింగ్‌కు పాల్పడిన ఒక కేసు నమోదు చేశారు.రాంగ్ పార్కింగ్‌పై కూడా కఠినంగా వ్యవహరించారు. తప్పుగా పార్క్ చేసిన 74 వాహనాలను టోయింగ్ చేయగా, మరో 179 మందిపై కేసులు పెట్టారు. మద్యం సేవించి వాహనం నడిపిన 47 మందిని పట్టుకుని, మొత్తం 55 వాహనాలను సీజ్ చేశారు.ఇతర మోటారు వాహన చట్ట ఉల్లంఘనల కింద 485 కేసులు నమోదయ్యాయి. అదనంగా, ఆర్టీఓ శాఖతో కలిసి 9 ప్రైవేటు, ఆర్టీసీ బస్సులను సంయుక్తంగా తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనం నడిపిన 26 మందికి మెజిస్ట్రేట్ రూ.2.42 లక్షల జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఏడిసిపి ప్రవీణ్ కుమార్ తెలిపారు.నగరంలో బైక్ రేసింగ్, రాష్ డ్రైవింగ్, మోడిఫై చేసిన సైలెన్సర్ల వినియోగంపై కూడా ప్రత్యేక నిఘా కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

## జీప్యాట్‌లో 'విజ్ఞాన్' విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు

గాజువాక,ఏప్రిల్ 8,ప్రభాతవార్త




జాతీయ స్థాయిలో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఫార్మసీ ఆప్టిట్యూడ్ టెస్ట్ (జిపిఎటి)-2026 ఫలితాల్లో దువ్వాడలోని విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ (విఐపిటి ) విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. బుధవారం విడుదలైన ఈ ఫలితాల్లో కళాశాలకు చెందిన 12 మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి అర్హత సాధించారు. ఫార్మా రంగానికి సంబంధించి అత్యంత క్లిష్టమైన ఈ పరీక్షలో ఒకే కళాశాల నుంచి ఇంతమంది ప్రతిభ చాటడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరీక్షలో అర్హత సాధించిన వారికి ఎం.ఫార్మసీ చదివేందుకు జాతీయ స్థాయి సంస్థల్లో ప్రవేశాలతో పాటు, ప్రభుత్వం నుంచి స్కాలర్‌షిప్‌లు అందనున్నాయి. విద్యార్థుల నిరంతర కృషి, అధ్యాపకుల శిక్షణ వల్లే ఈ విజయం సాధ్యమైందని ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణ దేవరాయలు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు చేసి ఫార్మా రంగంలో అగ్రగాములుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గందవరంలో ఘనంగా ముగిసిన పైడితల్లిమ్మ ఉత్సవాలు



పద్మనాభం,ఏప్రిల్ 8, ప్రభాతవార్త

మండలంలో గందవరం గ్రామంలో కొలువు దీరిన గ్రామదేవత పైడితల్లిమ్మ అమ్మవారి ఉత్సవాలు సోమవారం తొలేళ్లతో ప్రారంభమై బుధవారం కుంకుమ పూజతో ఘనంగా ముగిసాయి. ముఖ్యంగా మంగళవారం రాత్రి అనుపోత్సవంను గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రథోత్సవంను గ్రామ పెద్దలు ఉత్సహంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రజలు పసుపు కుంకుమలతో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో భవానీ భక్తులు అగ్నిగుండంను తొక్కారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా మాజీ సర్పంచ్ మురళీరాజు, పిఏసిఎస్ చైర్మన్ జుత్తాడ గణేష్, గ్రామ పెద్దలు స్వామినాయుడు, వెంకరమణ,గోవింద చర్యలు తీసుకున్నారు.పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

## కృష్ణాపురంలో క్వారీ నిర్వాహణకు నాయకులు అనుకూలం, యువకులు వ్యతిరేకం

పద్మనాభం, ఏప్రిల్ 8,ప్రభాతవార్త



మండలంలో కృష్ణాపురం గ్రామంలో సర్వే నెంబరు ఒకటిలో శ్రీలక్ష్మీనరసింహ రాక్ శాండ ఇండస్ట్రీస్ యాజమాన్యం ఏర్పాటు చేయనున్న క్వారీకి గ్రామ నాయకులు అనుకూల తెలపగా యువకులు వ్యతిరేకించారు. మంగళవారం సాయంత్రం గ్రామ ప్రారంభంలో విశాఖపట్నం జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ ముకుందరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి డిప్యూటీ కలెక్టర్ గోవింద ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఒకటవ సర్వే నెంబరులో ఎనభై ఎకరాలలో నిర్వహించనున్న క్వారీపై అభ్యంతరాలు చెపితే రికార్డు చేస్తారని అన్నారు. దీంతో గ్రామ నాయకులు నారాయణరావు, అన్నమయ్య,పైడినాయుడు, సామాజిక కార్యకర్తలు మాట్లాడుతూ క్వారీకి అనుకూలమని, కాని గ్రామస్థులకు పని కల్పించాలని, గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అలాగే యువకులు గాడు అప్పలరాజు, కంటుబోతు త్రినాధ మాట్లాడుతూ క్వారీ వల్ల ప్రజలు, పశువులు అనారోగ్యం పాలవుతాయని క్వారీ ఏర్పాటు చేస్తే సహించేదిలేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం గ్రామ చివరిలో పెట్టడం వారు అభ్యంతరం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దారు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వశాంతి సంకీర్తనా శోభాయాత్ర



విశాఖపట్నం ఏప్రిల్ 8 ప్రభాతవార్త

విశాఖపట్నంలో ప్రపంచమంతా శాంతి నెలకొనాలని శ్రీకృష్ణ భగవానుని ప్రార్థిస్తూ నిర్వహించిన విశ్వశాంతి ధర్మ సమ్మేళనం మరియు ప్రపంచ శాంతి కోసం చేసిన విశ్వశాంతి సంకీర్తనా శోభ యాత్ర ఘనంగా జరిగింది. ఇస్కాన్ విశాఖపట్నం శాఖ అధ్యక్షులు సాంబదాస్ మాతాజీ నితాయ్ సేవిని సారధ్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సంకీర్తనా శోభాయాత్ర రామకృష్ణ బీచ్ వద్ద గల కాళీమాత దేవాలయం నుండి ప్రారంభమై ఎంజీఎం సెల్వి వరల్డ్ వద్ద ముగిసింది. వివిధ దేశాలకు చెందిన పీఠాధిపతులు, బ్రహ్మచారులు, సన్యాసులు 500 మందికి పైగా పాల్గొన్నారు. ఈ శోభా యాత్రను నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చీ ప్రారంభించారు. అనంతరం ఆయన భక్తులను ప్రసంగిస్తూ జగద్గురువు శ్రీల ప్రభుపాదులవారు స్థాపించిన అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంస్థ ఇస్కాన్ విశ్వ వ్యాప్తంగా చేపడుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను కీర్తించారు. శ్రీకృష్ణ పరమాత్ముడు ప్రసాదించిన భగ వద్గీత లోగల శ్లోకాలను ప్రతి ఒక్కరూ చదివి తద్వారా జీవితాన్ని ఆధ్యాత్మికంగా మలుచుకోవాలన్నారు. శ్రీకృష్ణుని ప్రేమ అపారమైనదని ఆ ప్రేమను ప్రతి ఒక్కరూ పొందాలని సూచించారు. ఇస్కాన్ సాగర్ నగర్‌లో చేపడుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రశంసించి స్వామీజీకి మాతాజీకి అభినందనలు తెలిపారు. శోభాయాత్ర అనంతరం ఎంజీఎం సెల్వి వరల్డ్ ప్రధాన వేదికపై "భజన్ క్లబ్బింగ్ "పేరున నిర్వహించిన భక్తి సంగీత కార్యక్రమం వినుల విందుగా జరిగింది. ఇందులో భాగమైన భజనలు, సంకీర్తనలు, హరే కృష్ణ మహామంత్ర సంకీర్తన చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పలువురు గాయని గాయకులు పాల్గొని మధురంగా సంకీర్తనలు భజనలు ఆలపించారు. వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి రాజశేఖర్, అనిరుద్, నిమై వంశీకృష్ణ ప్రభు, నగరానికి చెందిన పలువురు ప్రముఖులు ఇస్కాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి అంగన్‌వాడీల్లో 'పోషణ్ పఖ్వాడా'

### -పెందుర్తి ఐసీడీఎస్ సీడీపీఓ మడక నీలవేణి

గాజువాక,ఏప్రిల్ 8,ప్రభాతవార్త



పెందుర్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ నెల 9 నుంచి 23 వరకు 8వ 'పోషణ్ పఖ్వాడా' (పోషకాహార పక్షోత్స వాలు) నిర్వహించనున్నట్లు సీడీపీఓ మడక నీలవేణి బుధవారం తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. సున్నా నుంచి రెండేళ్ల లోపు చిన్నారుల మేధోవికాసం, శారీరక ఎదుగుదలపై ప్రత్యేక అవగాహన కల్పిస్తారు. పిల్లలను మొబైల్ ఫోన్లు, టీవీలు వంటి డిజిటల్ స్క్రీన్లకు దూరంగా ఉంచి, ఆట పాటలు, అనుబంధ కృత్యాల వైపు మళ్లించేలా తల్లిదండ్రులకు వివరించనున్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో పోషకాహారం ప్రాముఖ్యతను వివరిస్తూ కార్యక్రమాలు నిర్వహించాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు.

## 11వ వార్డులో త్రాగు నీటి సమస్యకు పరిష్కారం

ఆరిలోవ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 11వ వార్డులో మంచినీటి సమస్య తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక శాసన సభ్యులు వెలగపూడి రామ కృష్ణ బాబుకు స్థానిక తెదేపా నాయకులు తెలియజేయగా వెంటనే ఆయన స్పందించి ప్రియదర్శని కాలనీలో సింటెక్ ట్యాంక్ అదేవిధంగా పార్వతి నగర్‌లో మంచి నీటి బోరు వేయించారు. ఈ రెండింటిని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, పార్టీ నాయకులు కాకి గంగరాజు, రాగతి అచ్యుతరావు చేతులు మీదుగా బుధవారం ప్రారంభించారు. మంచినీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రంగాల మంగరాజు, కడుపుట్ల చిన్నారావు, పల్లా కృష్ణ, రంగాల కొల్లి ఎర్రాజీరావు, పిట్టా దేవుడు, ప్రేమ్ కుమార్, జనసేన నాయకులు పల్లా నాని, జామి సతీష్, మూది నాగరాజు, మహిళా నాయకురాలు చందక లలిత, మజ్జి లక్ష్మి, సీత, జీవీఎంసీ వాటర్ వర్క్ ఇన్స్పెక్టర్ శేఖరు, స్థానిక సంఘం ప్రజలు పాల్గొన్నారు,

## నిషేధం కాగితాలకే పరిమితం...!

### బంకుల వద్ద యథేచ్ఛగా లూజ్ పెట్రోల్ విక్రయాలు -విశాఖలో బహిరంగంగా బాటిళ్లలో అమ్మకాలు -తనిఖీలు ఎక్కడ? అధికారుల పర్యవేక్షణ ఏది?

*పెట్రోల్ బంకుల వద్ద లూజ్ పెట్రోల్ విక్రయాలు నిషేధమని ప్రభుత్వ ఉత్తర్వులు స్పష్టంగా చెబుతున్నా, కొన్నిచోట్ల పరిస్థితి పూర్తిగా విరుద్ధంగా కనిపిస్తోంది. ముఖ్యంగా విశాఖ నగరంలోని పలు ప్రాంతాల్లో బాటిళ్లలో పెట్రోల్ విక్రయాలు ఎలాంటి భయాందోళన లేకుండా కొనసాగుతున్నాయి. గతంలో దేశాన్ని కుదిపేసిన హత్యలు, దహన ఘటనల్లో బంకుల వద్ద కొనుగోలు చేసిన పెట్రోల్ వినియోగించిన ఉదాహరణలు ఉన్నప్పటికీ, సంబంధిత శాఖల నిర్లక్ష్యం కారణంగా పరిస్థితి మారడం లేదు. నిబంధనలు అమలు చేయాల్సిన విజిలెన్స్, లీగల్ మెట్రాలజీ, సివిల్ సప్లైస్, పోలీసు శాఖల పర్యవేక్షణపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.*

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పెట్రోల్ బంకుల వద్ద బాటిళ్లు, డబ్బాలు, చిన్న కంటైనర్లలో ఇంధనం విక్రయించడం నిషేధం. ముఖ్యంగా పెట్రోల్‌ను నేరాలకు వినియోగించే అవకాశాలు పెరగడం, చిన్నపాటి నిర్లక్ష్యంతోనే అగ్నిప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే విశాఖలో పరిస్థితి మాత్రం పూర్తి భిన్నంగా ఉంది. మద్దిలపాలెం, గాజువాక, ఎన్ఏడి, కంచరపాలెం, పెందుర్తి,మధురవాడ,కొమ్మాది, మారికవలస, ఆనందపురం, తగరపువలస, భీమిలి ప్రాంతాల్లో కొన్ని పెట్రోల్ బంకుల వద్ద ప్లాస్టిక్ సీసాల్లో పెట్రోల్ ఇవ్వడం ఇప్పటికీ సాధారణంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. ద్విచక్ర వాహనం నిలిచిపోయిందని, జనరేటర్ కోసం కావాలని, ఇంటి అవసరమని చెప్పగానే కొంతమంది సిబ్బంది ఎలాంటి ధృవీకరణ లేకుండా బాటిళ్లలో నింపి ఇస్తున్నట్లు తెలుస్తోంది. కొన్నిచోట్ల బంక్ వద్దే ఖాళీ బాటిళ్లు సిద్ధంగా ఉంచి విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే పరిమిత పరిమాణంలో ఇంధనం ఇవ్వాలి. అది కూడా వినియోగదారుడి వివరాలు నమోదు చేసి, అవసరాన్ని ధృవీకరించిన తరువాత మాత్రమే ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఈ విధానం అనేక చోట్ల పూర్తిగా కనిపించడం లేదు. నగర పరిసర ప్రాంతాల్లో అయితే ఎలాంటి ప్రశ్నలు లేకుండానే బాటిల్ ఇచ్చిన వారికి పెట్రోల్ అందుతున్న దృశ్యాలు తరచుగా కనిపిస్తున్నాయి.ఈ నిర్లక్ష్యం కేవలం నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదు, భవిష్యత్తు నేరాలకు కూడా మార్గం సుగమం చేస్తోందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. 2019 లో హైదరాబాద్ లో యువ వెటర్నరీ వైద్యురాలి హత్య కేసులో నిందితులు బంక్ వద్ద బాటిల్‌లో పెట్రోల్ కొనుగోలు చేసి మృతదేహాన్ని దహనం చేసిన విషయం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసింది. ఆ ఘటన తర్వాత అన్ని రాష్ట్రాల్లో పెట్రోల్ బంకుల వద్ద బాటిళ్లలో విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచనలు వెలువడ్డాయి. అయినప్పటికీ కొన్ని నెలలకే ఆ నియంత్రణలు సడలిపోయాయి.రాష్ట్రంలో కూడా వ్యక్తిగత కక్షలతో జరిగిన పలు హత్యల్లో పెట్రోల్ వినియోగించిన కేసులు నమోదయ్యాయి. ఒంగోలు సమీపంలో ఇటీవల యువకుడిని హత్య చేసి దహనం చేసిన కేసులో ముందుగా పెట్రోల్ సేకరించినట్లు పోలీసులు వెల్లడించారు. చిన్న బాటిల్‌లో అందిన పెట్రోల్ పెద్ద నేరానికి కారణం కావచ్చని ఈ ఘటనలు మళ్లీ గుర్తు చేస్తున్నాయి.విశాఖలో మరొక ఆందోళనకర అంశం ఏమిటంటే బంకుల నుంచి తీసుకెళ్లిన పెట్రోల్‌ను వీధి వీధిన అధిక ధరలకు విక్రయించడం. కొన్నిచోట్ల రోడ్డు పక్కన ప్లాస్టిక్ సీసాల్లో నిల్వ చేసి ద్విచక్ర వాహనదారులకు విక్రయిస్తున్నట్లు సమాచారం. ఇది చట్ట విరుద్ధ నిల్వ మాత్రమే కాకుండా అగ్నిప్రమాదాలకు కూడా కారణమవుతోంది. వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే సమయంలో ఈ తరహా నిల్వలు మరింత ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఇక బంకుల పనితీరుపై వినియోగదారుల నుంచి మరిన్ని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొలతల్లో తేడాలు, నాణ్యతలో అనుమానాలు, డిజిటల్ మీటర్లపై సందేహాలు, భద్రతా ప్రమాణాల లోపం---ఇవి అన్నీ కలిసి పరిస్థితిని మరింత క్లిష్టంగా మారుస్తున్నాయి. కొన్ని బంకుల వద్ద అగ్నిమాపక పరికరాలు ఉన్నా ఉపయోగించలేని స్థితిలో ఉండటం, హెచ్చరిక బోర్డులు స్పష్టంగా లేకపోవడం, అత్యవసర మార్గాలు మూసివేయడం వంటి లోపాలు కనిపిస్తున్నాయి.విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, లీగల్ మెట్రాలజీ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, భూమిపై అలాంటి కదలికలు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీసులు కూడా లూజ్ విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం లేదని స్థానికులు అంటున్నారు. బంకుల వద్ద సీసాల్లో ఇంధనం తీసుకెళ్తున్న వారిని ఎవరూ ప్రశ్నించకపోవడం గమనార్హం.నిబంధనలు ఉల్లంఘించిన బంకులపై కేసులు నమోదు చేసి లైసెన్స్ రద్దు వరకు వెళ్లాల్సిన అవసరం ఉందని వినియోగదారుల సంఘాలు సూచిస్తున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత విచారణలు ప్రారంభించడం కంటే, ప్రమాదం జరగకుండా ముందే నియంత్రణ చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ప్రస్తుతం పరిస్థితి చూస్తే---నిషేధం ఉత్తర్వుల్లో మాత్రమే ఉంది, అమలు మాత్రం కనిపించడం లేదు. గతంలో బాటిల్‌లో కొనుగోలు చేసిన పెట్రోల్ ఘోర నేరాలకు కారణమైన ఉదాహరణలు ఉన్నప్పటికీ, ఇప్పటికీ అదే నిర్లక్ష్యం కొనసాగితే భవిష్యత్తులో మరో విషాదానికి ఇదే కారణమవుతుందనే ఆందోళన పెరుగుతోంది.

## ఉపాధి హామీ పథకం పనులపై బుధవారం సామాజిక తనిఖీ

అనందపురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలో గత ఏడాది 26 పంచాయితీల్లో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులపై బుధవారం సామాజిక తనిఖీ ప్రజా వేదికను నిర్వహించారు. ఎంపీడీవో వి.జానకి దేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 26 పంచాయతీలకు గాను 27 కోట్ల రూపాయల పనులకు ఆడిట్ నిర్వహించారు. కొన్ని పంచాయితీలో మస్తర్ల దిద్దుబాట్లు, మరియు కొన్ని పంచాయితీల్లో పని ప్రదేశాలలో సౌకర్యాలు లేవని గుర్తించారు. 1652 పనులకు గాను వేతన రూపంలో రూ.22 కోట్ల 28 లక్షల, మెటీరియల్ రూపంలో రూ.5 కోట్ల 42 లక్షలు ఖర్చు చేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఆఫీసర్ లలిత, రవీంద్ర , అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె ఆంజనేయులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## 'మీ డెంటల్ ఏజ్‌ను తెలుసుకోండి' నోటి ఆరోగ్య అవగాహనపై వినూత్న కార్యక్రమం

ఆరిలోవ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

హేలియన్‌కు చెందిన ప్రముఖ నోటి సంరక్షణ బ్రాండ్ సెన్సోడైన్, 'మీ డెంటల్ ఏజ్‌ను తెలుసుకోండి' పేరిట జాగృతి కార్యక్రమాలను ప్రారంభించడం ద్వారా భారతదేశంలో మెరుగైన నోటి ఆరోగ్యం పట్ల తన నిబద్ధతను బలోపేతం చేస్తోంది. ముందస్తు అవగాహనను పెంపొందించేందుకు, నివారణ అలవాట్లను ప్రోత్సహించేందుకు, సెన్సోడైన్ ఇండియన్ డెంటల్ అసోసియేషన్ తో భాగస్వామ్యం కుదుర్చుకుని డెంటల్ ఏజ్ టెస్ట్‌ను ప్రవేశపెట్టింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ రసాయనాలు ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్, ఢిల్లీలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నోటి ఆరోగ్య సంరక్షణను ప్రజారోగ్య ప్రాధాన్యతగా మార్చాలన్న ప్రభుత్వ నిబద్ధతను ఆమె ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. ఆమెతో పాటు ఇండియన్ డెంటల్ అసోసియేషన్ గౌరవ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అశోక్ ధోబ్లే మరియు హేలియన్ సీఈఓ ఇండియా, ప్రెసిడెంట్ ఇండియన్ సబ్ కాంటినెంట్ కేదార్ లేలే కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవంలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ మాట్లాడుతూ.. "మొత్తం శ్రేయస్సుకు నోటి ఆరోగ్యం చాలా కీలకం అయినప్పటికీ దీనిపై అవగాహన, సకాలంలో తీసుకునే చర్యలు పరిమితంగానే ఉన్నాయని, నివారణ సంరక్షణను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు, ముందస్తు జోక్యాన్ని ప్రోత్సహించేందుకు సెన్సోడైన్ తమ వినూత్న డెంటల్ ఏజ్ టెస్ట్ వంటి కార్యక్రమాలు చాలా అవసరమని, సరసమైన, నాణ్యమైన దంత సంరక్షణ అందుబాటును విస్తరించడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు. హేలియన్ ఇండియా సీఈఓ , ఇండియా సబ్ కాంటినెంట్ ప్రెసిడెంట్ కేదార్ లెలే మాట్లాడుతూ.. ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మా కొత్త కార్యక్రమం 'డెంటల్ ఏజ్ టెస్ట్'ను ఉపయోగించుకుని, ప్రజల నోటి ఆరోగ్యం ఎలా మెరుగుపడి దానిని కాపాడుకునేందుకు వారు ముందుగానే తీసుకోగల చర్యల గురించి వారికి సులభమైన, సహజమైన ఇన్‌సైట్లను అందిస్తుందని మానవత్వంతో మెరుగైన రోజువారీ ఆరోగ్యాన్ని అందించాలనే హేలియన్ లక్ష్యానికి కట్టుబడి, అవగాహనను విస్తరించడం, చురుకైన నోటి సంరక్షణను అందరికీ సులభతరం మరియు మరింత సమ్మిళితం చేయడమే మా ప్రాధాన్యతగా ఉంటుంది" అని వివరించారు.

## అమెజాన్ విక్రయ రుసుముల సవరణను స్వాగతించిన ఇండియా ఎస్ఎంఈ ఫోరం

ఆరిలోవ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

అమెజాన్ ఇండియా ఇటీవల చేసిన విక్రయ రుసుముల సవరణను ఇండియా ఎస్ఎంఈ ఫోరం బుధవారం స్వాగతించింది. సూక్ష్మ, చిన్న మధ్య తరహా సంస్థలు(ఎంఎస్ఎంఈలకు) ఆన్‌లైన్ అమ్మకాలను ఆర్థికంగా లాభదాయకంగా మార్చేందుకు ఇది ఒక సమయానుకూలమైన చర్య అని పేర్కొంది. గతంలో 300 రూపాయల లోపు ఉత్పత్తులకే పరిమితమైన సున్నా రెఫరల్ ఫీజు విధానాన్ని ఇప్పుడు 1,000 రూపాయల లోపు ఉత్పత్తులకు విస్తరించారు. దీనివల్ల గతంలో ఉన్న 1.2 కోట్ల ఉత్పత్తుల సంఖ్య 12.5 కోట్లకు పెరిగింది. ఇది 1,800 ల కంటే ఎక్కువ విభాగాలకు వర్తిస్తుంది. డిజిటల్ వ్యాపారంలో చిన్న విక్రేతలు ఎదుర్కొంటున్న తక్కువ లాభాలు, ఖర్చుల ఒత్తిడి వంటి సమస్యలను ఈ వ్యూహాత్మక నిర్ణయం నేరుగా పరిష్కరిస్తుంది. ఆన్‌లైన్ అమ్మకాల ఆర్థిక అంశాలు ఎంఎస్ఎంఈలకు అత్యంత కీలకమైనవని ఇండియా ఎస్ఎంఈ ఫోరం ప్రెసిడెంట్ వినోద్ కుమార్ అన్నారు. జీరో రెఫరల్ ఫీజును మరింత పెద్ద ఎత్తున ఉత్పత్తులకు విస్తరించడం అనేది విక్రేతల మనుగడను మెరుగుపరచడంలో ఒక అర్థవంతమైన అడుగు అని, ముఖ్యంగా ధరల పట్ల సున్నితంగా ఉండే విభాగాల్లో ఇది ఎంతో మేలు చేస్తుందని, అమెజాన్ వద్ద విక్రేతలు విజయం సాధించినప్పుడే మేం విజయం సాధించామని నమ్ముతాము అని భట్నాగర్ పేర్కొన్నారు. భారత దేశ ఈ - కామర్స్ వృద్ధి ప్రస్తుతం టైర్-2 మరియు టైర్-3 నగరాల విక్రేతల ద్వారా వేగంగా పుంజుకుంటున్న సమయంలో ఈ పరిణామం చోటు చేసుకుందని ఐఎస్ఎఫ్ పేర్కొంది. కొన్ని నగరాల్లో వ్యాపారాలను విస్తరించడానికి ఖర్చుల అంచనా, లాభాల మార్జిన్లు కీలక పాత్ర పోషిస్తాయని వెల్లడించారు. భారత దేశ డిజిటల్ వాణిజ్య వ్యవస్థలో చిన్న వ్యాపారాలు సమర్థవంతంగా ఎదగడానికి వీలుగా ఈ నిబంధనల చట్రాన్ని సరళీకరించడం, క్రమబద్ధీకరించడం చాలా ముఖ్యమని అన్నారు.




## స్మార్ట్ కిచెన్లకు మిడ్ డే మీల్ అప్పగింతకు వ్యతిరేకంగా ఆందోళన..

- పథక కార్మికుల పొట్ట కొట్టొద్దని విజ్ఞప్తి - బుచ్చియ్యపేటలో వినతి పత్రం సమర్పణ

**బుచ్చయ్యపేట ఏప్రిల్ 8 (ప్రభాతవార్త)**



మధ్యాహ్నం భోజన పథకాన్ని స్మార్ట్ కిచెన్ పేరుతో ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని పథక కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఐటియూ ఆధ్వర్యంలో బుచ్చియ్యపేట మండలంలోని పాఠశాలల కార్మికులు ఎంఈఓ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టి వినతి పత్రం సమర్పించారు.పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలుతో విద్యార్థుల హాజరు పెరిగి, డ్రాప్‌అవుట్లు తగ్గుతున్నాయని గుర్తుచేశారు. అలాంటి పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం సరైంది కాదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ వి నాయుడు సీతా, సత్యవతి, గట్ల నూకరత్నం, గండి సత్యవతి, కొలుమాలి ఈశ్వరమ్మ, మా లక్ష్మి, జగదీశ్వరి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ వినియోదారులకు ఎంతో మేలు

**మాకవరపాలెం ఏప్రిల్ 8 (ప్రభాతవార్త)**



ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ విద్యుత్ వినియోగదారులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(నర్సీపట్నం) ఎస్.రామకృష్ణ అన్నారు. ఈమేరకు మాకవరపాలెం మండలం తెల్లిపాలెం పంచాయతీలో మాజీ సర్పంచ్ అల్లు రామునాయుడు అధ్యక్షతన సోలార్ విద్యుత్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈ.ఈ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యుత్ వినియోగదారుడు సోలార్ పథకంలో చేరి డబ్బులు ఆదా చేసుకోవాలన్నారు. గృహ అవసరాలకు పూర్తి ఉచితంగా విద్యుత్తు పొందడమే కాకుండా మిగులు ఉత్పత్తిని ప్రభుత్వ కొనుగోలు చేసి వినియోగదారుడికి లాభం చేకూర్చడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వి.త్రినాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ సబ్సిడీతోపాటు బ్యాంకు రుణంతో సోలార్ సిస్టం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వ సబ్సిడీ ద్వారా రాయితీని వినియోగించుకొని సోలార్ విద్యుత్ పథకంలో చేరడం వలన బహుళ ప్రయోజనాలు ఉన్నాయన్న విషయం ప్రతి వినియోగదారుడు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అల్లు రామునాయుడు పీఎం సూర్యఘర్ పథకం సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేసుకోవడం వలన ప్రతి కుటుంబానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల విద్యుత్ శాఖ ఇంజనీర్ ఏ.బాలకృష్ణ మాట్లాడుతూ సోలార్ విద్యుత్తు ఏర్పాటుకు ఆసక్తి కలిగిన వినియోగదారులు తమను సంప్రదించాలని అవసరమైన పూర్తిస్థాయి బాధ్యత తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ నాయుడు విద్యుత్ శాఖ అధికారులను విద్యుత్ వినియోగదారుల సమక్షంలో సాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యుత్తు వినియోగదారులు మహిళలు విద్యుత్తు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో అనకాపల్లి పోలీస్ సత్తా ఆల్ రౌండ్ ఛాంపియన్‌గా నిలిచిన ఆర్మ్డ్ రిజర్వ్ మహిళా కానిస్టేబుల్ పావని కుమారి

**అనకాపల్లి, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త):**

అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖకు చెందిన ఆర్మ్డ్ రిజర్వ్ మహిళా కానిస్టేబుల్ లింగేటి పావని కుమారి క్రీడా రంగంలో అద్భుత ప్రదర్శనతో జిల్లా పోలీస్ ఖ్యాతిని జాతీయ స్థాయికి చేర్చారు. ఇటీవల నిర్వహించిన జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025 లో ఆమె అసాధారణ ప్రతిభ కనబరిచి. మహిళల ఆల్ రౌండ్ ఇండివిడ్యువల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు. ఈ క్రీడా పోటీల్లో పావని కుమారి వివిధ విభాగాల్లో తన బహుముఖ ప్రజ్ఞను చాటుతూ మొత్తం 7 పతకాలను సాధించారు. 100 మీటర్ల పరుగు పందెం, 200 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్, షార్ట్ పుట్, జావిలిన్ త్రో, డిస్కస్ త్రో షటిల్ బ్యాట్మెంటన్, పావని కుమారి గతంలో కూడా జాతీయ స్థాయిలో తన సత్తా చాటారు. ఆల్ ఇండియా జూనియర్ నేషనల్ 100 మీటర్ల విభాగంలో , ట్రాయతలిన్ లో పతకాలు సాధించడమే కాకుండా 2018లో ఆల్ ఇండియా యూనివర్సిటీస్ 2024లో జరిగిన ప్రతిష్టాత్మక ఆల్ ఇండియా పోలీస్ మీట్ లో కూడా జిల్లా తరపున పాల్గొని తన ప్రతిభను నిరూపించుకున్నారు. విజయ కేతనం ఎగురవేసిన పావని కుమారిని విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పావని కుమారి సాధించిన ఈ విజయం తోటి సిబ్బందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని రాష్ట్ర, జాతీయ పతకాలు సాధించి జిల్లా పోలీస్ శాఖకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ వ్యవస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, మన్మధరావు, రమణమూర్తి, సంజీవరావు, పోలీస్ సిబ్బంది పావని కుమారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతి కుటుంబంలో ఒక మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలి

- ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

**ఎలమంచిలి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**



నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం లో ఒక మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలన్న ముఖ్యమంత్రి నినాదాన్ని పురస్కరించుకుని మహిళలు ఆర్థికా భివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ పిలుపు నిచ్చారు. పట్టణంలోని ధర్మవరం వీధిలో ఎన్ఈసీసీ, ప్రభుత్వం అందించిన ఎగ్ కార్ట్‌లను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గుడ్డులోని పోషక విలువలను తెలుసుకుని, ఆహారంలో ఎక్కువగా ఉపయోగిం చాలని ఆయన సూచించారు. ఇలాంటి ఎగ్ కార్ట్స్ అందుబాటులోకి రావడం వల్ల మహిళా సంఘాల సభ్యులకు మంచి ఉపాధి లభిస్తుందని, తద్వారా వారు ఆర్థికంగా ఎదుగుతారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎగ్ కార్ట్‌లను మెప్మా ఆధ్వర్యంలో మంజూరు చేయగా, వీటిని ఒంటరి మహిళలకు, పేద మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆర్థికంగా స్థిరపడాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు సూచించారు. అనంతరం మెప్మా ఆర్పీలకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఇచ్చిన హోమ్ కంపోస్ట్ కిట్లను ఎమ్మెల్యే, కమిషనర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, పట్టణ టిడిపి నాయకులు గొర్లె నానాజీ, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు అన్నం బాబ్జి, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు,కొటారు శ్రీనివాసరావు కర్రీ ఝూన్సీ, కొటారు సాంబ, లాలం సోమి నాయుడు, కోటారు నరేష్, లంక ఉదయ్ కుమార్, కమిషనర్ ప్రసాద్ రాజు, మెప్మా సీఎంఎం పద్మావతి, సీఓలు, ఆర్పీ సిబ్బంది పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

- బీజేపీ ముఖ్య నాయకులకు ఎంపీ సీఎం రమేష్ దిశా నిర్దేశం

**అనకాపల్లి ఏప్రిల్ 8 :(ప్రభాతవార్త)**





వచ్చే కొద్ది నెలల్లోనే జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తల సిద్ధంగా ఉండాలని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా సమావేశం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో మన ఊరు-మన జెండా ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) కార్యక్రమాలపై జిల్లా కార్యవర్గ సభ్యులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జిల్లా పదాధికారులు, క్రియాశీలక కార్యకర్తలతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రైల్వే స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి.ఎం రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రతి ఏడాది జరిగే నిరంతర ప్రక్రియ అని తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు, అభ్యంతరాల పరిష్కారం ఈ ప్రక్రియలో భాగమని వివరించారు. ఎస్ ఐ ఆర్ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ లేదా కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టినది కాదని, ఇది 2002 నుంచే అమల్లో ఉన్నదని అన్నీ పార్టీలు అను సరిస్తాయి అని స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతికత వినియోగంతో ఈసారి ఓటర్ల జాబితాలో అనర్హుల తొలగింపు మరింత పారదర్శకంగా జరుగుతోందని చెప్పారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ చురుగ్గా పాల్గొని, విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వ్యవస్థలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. మన ఊరు-మన జెండా కార్యక్రమానికి కార్యకర్తల పిలుపు మేరకు జిల్లా పరిధిలో ఎక్కడ కార్యక్రమం నిర్వహించినా తాను హాజరవుతానని హామీ ఇచ్చారు.జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకు పూర్తి సహకారం పార్టీ తరుపున అందిస్తామని పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాయకులు సిద్ధం కావాలని సూచించారు.గ్రామాల్లో ఇతర పార్టీల జెండాల పక్కనే బీజేపీ జెండా కూడా ఎగరవేయాలని, వచ్చే ఆరు నెలల్లో ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విస్తరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.రాష్ట్ర అధ్యక్షుడిగా పి వి ఎన్ మాధవ్ బాధ్యతలుచేపట్టిన తర్వాత రాష్ట్రంలో బీజేపీ మరింత బలోపేతమైం దని ప్రశంసించారు. ఆయన నిరంతరం రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని కొనియాడారు. కార్యకర్తలు తమ సమస్యలను నేరుగా ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని సూచించి త్వరలో పూర్తి స్థాయి కమిటీలు అమల్లోకి వస్తాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిలో పార్టీ నాయకత్వం స్థానిక నేతల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్ , బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు , ముత్యాల వెంకటేశ్వరరావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నగంటి అప్పారావు, పుట్ట గంగయ్య, కొణతల రాజబాబు, ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాం జిల్లా కన్వీనర్ డాక్టర్ రత్న భరత్ , పార్టీ ప్రధాన కార్యదర్శులు జిల్లా కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో క్రియాశీలక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంఏఎల్ కళాశాల విద్యార్థులకు మలబార్ గోల్డ్ ఉపకార వేతనాలు వితరణ

**అనకాపల్లి ఏప్రిల్ 8 :(ప్రభాతవార్త)**



అనకాపల్లి మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్థానిక ఏ ఎం ఏ ఎల్ కళాశాలలో మలబార్ గోల్డ్ అనకాపల్లి శాఖ వారు ఉపకార వేతనాలు వితరణ కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఎంపికైన తొమ్మిది మంది కళాశాల విద్యార్థినిలకు మొత్తం 64 వేల రూపాయలు అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. జయ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల గవర్నింగ్ బాడీ ప్రెసిడెంట్ శ్రీధరాల కృష్ణ పేర్రాజు, కరస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు, మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తమ్మన రఘుబాబు, కార్యదర్శి కొణతాల లక్ష్మీనారాయణ రావు (పెదబాబు) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొణతాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మలబార్ గోల్డ్ వారు అందజేస్తున్న సహాయం పేద విద్యార్థులకు ఆర్థికంగా ఎంతో దోహదపడుతుందని అన్నారు. అనకాపల్లి మర్చంట్స్ అసోసియేషన్ వారు 1945లోనే ఇటువంటి కార్యక్రమాలు మొదలుపెట్టి ఈనాటికి కొనసాగిస్తున్నాము అన్నారు. అలాగే వర్తక సంఘ ప్రెసిడెంట్ తమ్మన రఘుబాబు మాట్లాడుతూ ఇటువంటి సహాయ సహ కారములను విద్యార్థులు అందిపుచ్చుకుని వారి ఉన్నత చదువులకు వినియోగించుకోవాలని కోరారు. కళాశాల ప్రెసిడెంట్ కృష్ణ పేర్రాజు మలబార్ గోల్డ్ అనకాపల్లి శాఖ వారికి ధన్యవాదాలు తెలియజేసి విద్యార్థులు ఇంకా చురుకుగా ఉండి ఎక్కువమంది ఉపకార వేతనాలు అందిపుచ్చుకునే విధముగా ఉండాలని పిలుపునిచ్చారు. మలబార్ గోల్డ్ అనకాపల్లి శాఖ స్టోర్ హెడ్ ముజామిల్ మాట్లాడుతూ మలబార్ సంస్థ 1993లో స్థాపించబడి మన దేశంలోనే కాకుండా ఇతర దేశాలలో కూడా అప్రతిహతంగా కొనసాగుతుందని, సేవా కార్యక్రమాల్లో భాగంగా పేదలకు భోజన సదుపాయం, విద్యార్థులకు ఉపకార వేతనాలు, చదువులు మానేసిన వారిని సేకరించి మైక్రో లెర్నింగ్ సెంటర్స్ ద్వారా విద్యను అందిస్తున్నట్లు తెలియజేశారు. 2026-27 విద్యా సంవత్సరంలో సుమారు 2 కోట్ల రూపాయల వరకు ఉపకార వేతనాలు కోసం ప్రకటించారని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి. నిరంజన్ కుమార్, సూపర్నెంట్ పి. అనురాధ, మలబార్ గోల్డ్ అనకాపల్లి శాఖ మేనేజర్ జి. నాయుడు, టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు మలబార్ గోల్డ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన..

**కశింకోట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త;**



మండలంలోని తాళ్లపాలెం అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా అపోలో ఫార్మసీ పీ.ఎల్.లీడర్ నక్కినప్రసాద్ మాట్లాడుతూ అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో కొన్ని ఏళ్లుగా గ్రామాలలో వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఈ వైద్య శిబిరానికి షుగర్, బీపీ,కంటి, చెవి తదితర సమస్యలతో 80 మంది రోగుల రావడం జరిగిందని వారికి పరీక్ష చేయడం జరిగిందన్నారు. గ్రామీణ పేదలకు కార్పొరేట్ వైద్య సేవలందించే లక్ష్యంగా అపోలో ఫార్మసీ ఉంటుందన్నారు. కార్యక్రమంలో అపోలో వైద్యులు హేమ, సిబ్బంది ఉన్నారు.

## పేదలకు కంటి వైద్యం

- ఆకుల ఫౌండేషన్ ముందడుగు.. 25 మంది శస్త్రచికిత్సలుకి ఎంపిక

**బుచ్చయ్య పేట ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



ఆకుల హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఆర్కో స్వచ్ఛంద సంస్థ, అయితే ఐ డ్రీమ్ ఆప్టికల్స్ మరియు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన భారీ ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ శిబిరానికి గ్రామ ప్రజలతో పాటు సమీప గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో బాధితులు హాజరై వైద్య సేవలు పొందారు.శిబిరంలో సుమారు 70 మందికి అత్యాధునిక పరికరాలతో రెటీనా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం తీవ్రమైన రెటీనా సమస్యలతో బాధపడుతున్న 25 మందిని నిపుణులైన వైద్యులు శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, పేద ప్రజలకు నాణ్యమైన కంటి వైద్యం అందించడమే తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రెటీనా వంటి క్లిష్ట సమస్యలను గుర్తించి, బాధితులకు చూపు ప్రసాదించేందుకు తమ సంస్థ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల హెల్పింగ్ ఫౌండేషన్ సభ్యులు, శంకర్ ఫౌండేషన్ వైద్య బృందం, గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సేవకులు,రిఫ్లెక్షన్ లోకేషన్ సిబ్బంది, సిస్టర్‌లు, క్యాంప్ కోఆర్డినేటర్లు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి ఓ పి నూతన భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:**



పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి టోయోత్స్ రేర్ ఎర్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సి ఎస్ ఆర్ ఫండ్స్ సౌజన్యంతో ఓపి భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో సరైన ప్రణాళికలు లేకుండా ఊరి చివరన నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి సమస్యను తాను ఎమ్మెల్యేగా పదవి చేపట్టినప్పటి నుంచి అనేకసార్లు శాసనసభలో తెలియజేశానని అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లానన్నారు. ఏది ఏమైనప్పటికీ ఎలమంచిలి జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాలు సమయంలో బాధితులకు సరియైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో దానితోపాటు ఎలమంచిలి పరిసర ప్రాంత ప్రజల ఆసుపత్రికి వస్తుంటారు వారికి వీలుగా ఉండేటట్లు టోయోత్స్ రేర్ ఎర్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సి ఎస్ ఆర్ ఫండ్స్ సౌజన్యంతో ఓపి భవనాన్ని నిర్మించడం చాలా సంతోషంగా ఉందని కంపెనీ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ గోపి,పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్లె శివన్నారాయణ మూర్తి,కూటమి నాయకులు జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు, లాలం సోమనాయుడు, లంక ఉదయ్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడే కనకమహాలక్ష్మీ అమ్మవారి జాతర

**(ఎస్ రాయవరం ఏప్రిల్ 8 ప్రభాతవార్త)**



మండలంలో కర్రివానిపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి జాతర గురువారం జరగనున్నది. ఈ జాతరకు గ్రామంలోనుండి బయట ఉద్యో గం, వ్యాపారస్తులు మరియు హైదరాబాదు నుండి అమ్మవారి మొక్కులు తీసుకునేందుకు భారీ సంఖ్యలోభక్తులువస్తుంటారు. పలు సాంస్కృతి కార్యక్రమాలు,వారి విద్యుత్ అలంకరణ, గ్రామస్తులుకమిటీ సభ్యులు ఏర్పాటు చేస్తున్నారు.

## ప్రజల సమస్యల పరిష్కరించడమే జనవాణి ముఖ్య ఉద్దేశం

- ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



పట్టణంలోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రతి బుధవారం నిర్వహించే జనాభాని కి వచ్చే ఫిర్యాదులను సత్వర న్యాయం చేకూర్చే విధంగా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సూచించారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ జనవాని కార్యక్రమంలో పాల్గొని అర్జీలను సేకరించారు. ఒకసారి జనావాని కార్యక్రమంలో సమస్యలతో వచ్చేవారు తిరిగి మల్ల జనవాని కార్యక్రమానికి సమస్యతో రాకుండా ఆ సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రజా వినతులను స్వీకరించి సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బోద్ధపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, కర్రీ ఝూన్సీ,మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు,పిట్టా శ్రీనివాసరావు,ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ 1.09 కోట్లు రూపాయలు బాధితులకు అందజేత

- ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...

**ఎలమంచిలి, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:**



పట్టణములోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నియోజకవర్గంలోని 4 మండలాలలోని సీఎంఆర్ కింద ఆర్థికంగా బలహీనమైన అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ప్రజలకు ఆర్థిక సహాయం అందించడానికి 1.09 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రధానంగా ముఖ్యమంత్రి సహాయ నుండి పేద ప్రజలకు పెద్ద శస్త్ర చికిత్సలు, క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ మార్పిడి, తీవ్రమైన గాయాలు వంటి వైద్య చికిత్సల కోసం సహాయం అందించబడుతుందని అన్నారు కుటుంబ పోషకర్లు మరణించడం లేదా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సహాయం అందుతుందని అన్నారు. పట్టణంలోని ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎలమంచిలి రాంబిల్లి ,మునగపాక, అచ్యుతాపురం, మండలాలలో ఇప్పటివరకు 15 విడతల్లో 323 దరఖాస్తులు రాగా 211 మంజూరయ్యాయని, 1.09 కోట్లు రూపాయలు బాధితులకు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. 112 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు.

## మధ్యాహ్న భోజనం పథకం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిఐటియు ఆందోళన

**(అచ్చుతాపురం ఏప్రిల్ 8 ప్రభాతవార్త)**




అచ్చుతాపురం మండలంలో మధ్యాహ్న భోజనం పథకాన్ని"స్మార్ట్ కిచెన్" పేరుతో ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంఈఓకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ కూండ్రపు సోమునాయుడు మాట్లాడుతూ, పేద పిల్లలకు పోషకాహారం అందిస్తున్న మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు గత 23 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో సేవలందిస్తున్నారని తెలిపారు. సమయానికి బిల్లులు రాకపోయినా, మెనూ చార్జీలు సరిపోకపోయినా అప్పులు చేసి అయినా పిల్లలకు వేడి భోజనం అందిస్తున్నారని పేర్కొన్నారు.కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు ఈ పథకాన్ని"స్మార్ట్ కిచెన్" పేరుతో కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలని చూస్తున్నాయని ఆరోపించారు. అక్షయపాత్ర, నవ ప్రవేశ్, ఇస్కాన్ వంటి సంస్థలకు ఈ బాధ్యతలు అప్పగించడం వల్ల కార్మికుల ఉపాధి కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు.మధ్యాహ్న భోజనం పథకం వల్ల విద్యార్థుల హాజరు పెరుగుతుందని, డ్రాప్ అవుట్స్ తగ్గుతాయని, ముఖ్యంగా బాలికల చదువులో పురోగతి సాధ్యమవుతుందని ప్రభుత్వమే చెబుతుందని గుర్తుచేశారు. అలాంటి పథకాన్ని ప్రైవేటీకరించడం విద్యకు దూరం చేసే చర్యగా అభివర్ణించారు. పద్యరూపంలో కార్మికుల బాధలు "పేదల పిల్లల పొట్ట నింపే పథకం ఇది, పసిపిల్లల భవిష్యత్తు కాపాడే దీపం ఇది. అన్నం వండే అమ్మల చెమట చుక్కలతో, అభివృద్ధి అక్షరాలు రాసే సంకల్పం ఇది."చేతికి తక్కువ జీతం, గుండెల్లో సేవా భావం, అప్పులు చేసి అయినా పిల్లలకే అన్నదానం. ఇది కేవలం పథకం కాదు - జీవనాధారం, దాన్ని ప్రైవేట్ చేయడం అన్యాయం ఘోరం!"ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు సత్యవతి, వరలక్ష్మి, కృష్ణవేణి, కొండమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అచ్చయ్యపేటలో ఘనంగా మన ఊరు-మన జెండా కార్యక్రమం ముఖ్యఅతిథిగా డాక్టర్ సీఎం రమేష్

**అనకాపల్లి రూరల్ ఏప్రిల్ 8 :(ప్రభాతవార్త)**



బీజేపీ స్థాపన దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా అనకాపల్లి రూరల్ మండలం అచ్చయ్యపేట గ్రామంలో బుధవారం మన ఊరు-మన జెండా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైల్వే స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ అనకాపల్లి ఎంపీ డాక్టర్ సి.ఎం రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఎంపీకి బీజేపీ నాయకులు, కార్యకర్తలు పూలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో బీజేపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సి.ఎం రమేష్ మాట్లాడుతూ బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా మన ఊరు-మన జెండా కార్యక్రమం నిర్వహిస్తూ గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. అలాగే కేంద్రీయ విద్యాలయానికి సంబంధించిన పలు అంశాలు గ్రామస్తులు తెలియజేశారని వాటిని కచ్చితంగా పరిగణలోకి తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించండి

- ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం

**కసింకోట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త;**



బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మండలంలోని నరసింగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాల గురించి వివరించారు. విద్యార్థుల పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.వి సుజాత, బి వీ .లక్ష్మి, ఆర్, నాగమణి, జి కాశి తదితరులు పాల్గొన్నారు.

ong-11._ong-11.qxd 4/8/2026 11:55 PM Page 1






## జిసిసిలో 200 కొత్త నియామకాలుపై
# రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా

- 154 కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ చర్యలు
- జిసిసి సమీక్ష సమావేశంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**పాడేరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

గిరిజన సహకార సంస్థ లో 200 కొత్త ఉద్యోగాలు నియామకాలు చేపట్టడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడం జరుగుతుందని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు. 154 కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ సాధ్యాసాధ్యాలను పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. విశాఖపట్నంలోని గిరిజన సహకార సంస్థ (జిసిసి) ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి మరియు గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి ఆధ్వర్యంలో జిసిసి కార్యకలాపాలపై సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ సమావేశంలో చర్చించిన అన్ని అంశాలపై సమీక్ష నిర్వహించి, ముఖ్యంగా 200 కొత్త నియామకాలు చేపట్టడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడం జరుగుతుందని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు. 154 కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ సాధ్యాసాధ్యాలను పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. జిసిసి కొత్త కార్యాలయ భవనం నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే డిఆర్ డిపోలు మరియు గోదాముల మరమ్మత్తులు మరియు భావన నిర్మాణం చేపెడతామన్నారు. ఈఅర్పి వ్యవస్థ అభివృద్ధి జరుగుతుందని ఇకపై ఏం.ఎఫ్ పి ఏపీ వస్తువుల కొనుగోలు సమయంలో రైతులకు చెల్లింపులు తప్పనిసరిగా బ్యాంక్ ఖాతాల ద్వారా మాత్రమే చేయడం జరుగుతుందని తఫిర వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు మంత్రి సంధ్యారాణి జారీ చేశారు.





జిసిసి మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.ఎస్. శోబిక ఐఎఎస్ స్కాచ్ అవార్డు అందుకున్నందుకు మంత్రి సంధ్యారాణి అభినందించారు. ఈ సమావేశానికి స్వాగతోపణ్జాసం చేసిన జి సి సి ఎండి ఎస్.ఎస్. శోబిక మాట్లాడుతూ జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన సహకార సంస్థ గిరిజన రైతుల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని, ముఖ్యంగా జివ సి అరకు కాఫీ కొనుగోలు, ఎగుమతులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారన్నారు. అలాగే జిసిసిలో ఖాళీ ఉద్యోగాల భర్తీ, కారుణ్య నియామకాలు మరియు జిసిసి భవిష్యత్ దిశ నిర్దేశాలపై చైర్మన్ శ్రావణ్ కుమార్ వివరించారు. ఈ సమావేశానికి స్వాగతోపన్యాసం చేసిన జిసిసి ఎండి ఎస్.ఎస్.శోబిక మాట్లాడుతూ గిరిజన జీవనోపాధి అభివృద్ధిలో విశిష్ట సేవలకు గాను స్కాచ్ అవార్డు రావడం అందరి భాగస్వామ్యంతో శ్రమ ఫలితం ఎండి శోభిక అన్నారు. గిరిజన సహకార సంస్థ యొక్క సంస్థాగత బలాలు ,సంస్థ విస్తరణ మరియు రూపాంతరం వంటి అంశాలను ఎండి వివరించారు. సంస్థలో ఉన్న సంస్థాగత నిర్మాణం, ఖాళీ ఉద్యోగాల సమస్యలు, పునర్వ్యవస్థీకరణ అవసరం తదితర అంశాలపై చేపట్టవలసిన చర్యలు మరియు వాటి ఫలితాలను సమగ్రంగా ఎండి సమావేశంలో వివరించారు. అలాగే సంస్థ భవిష్యత్ దృష్టి మిషన్, ముఖ్య ప్రాధాన్యతలు వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని సంస్థను మరింత బలోపేతం చేయనున్నట్లు శోభిక పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో భాగంగా 33 మంది సేల్స్ మెన్లను జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పిస్తూ గిరిజన సంక్షేమ మంత్రి సంధ్యారాణి, చైర్మన్ శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసారు. ఈ సమీక్ష సమావేశంలో జి సి సి ప్రధాన కార్యాలయ విభాగాధిపతులు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డివిజనల్ మేనేజర్లు, మేనేజర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రైకర్ రుణాల ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధి సాధించాలి

**హుకుంపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**



మండలంలోని స్థానిక మహిళ సమాఖ్య కార్యాలయం వెలుగు కార్యాలయంలో ట్రైకర్ రుణాల లబ్దిబద్దారులతో సమావేశం స్థానిక వెలుగు ఎపిఎం చెట్టి అప్పయమ్మ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. సభ అధ్యక్షులు టిడిపి మండల అధ్యక్షులు శతక బొంజు బాబు అధ్యక్షన ఈ సమావేశాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమానికి టీడీపీ అరకు ఇంచార్జి విజయనగరం జోనల్ రీజనల్ చైర్మన్ డాఖిఖి సియారి దొన్ను దొర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా వెలుగు ఎ పి ఎం చెట్టి అప్పయమ్మ మాట్లాడుతూ మహిళల అన్ని రంగంలో రాణించాలని రాష్ట్ర ప్రభుత్వం ట్రైకర్ రుణాలు ఏర్పాటు చేసిందని ఆమె కొనియాడారు. నీ అవకాశాన్ని మహిళలు అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ డి పి ఎం ప్రభాకర్ రావు, మాట్లాడుతూ జీరో శాతం వడ్డీతో 50 సబ్సిడీతో రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని మహిళలు ఈ అవకాశాన్ని చదివినగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం ఉద్దేశించి సియ్యారి దొన్ను దొర మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం ఉపాధి ద్వారా బంగారు కుటుంబాలు కావాలని మహిళల ద్వారా సాధ్యమవుతుందని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం ఆయంలో హుకుంపేట మండలంలో 37 మందికి ట్రైకర్ రుణాలు మంజూర అయిందని ఆయన అన్నారు. అందరూ తమ యూనిట్ ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాలని వ్యాపారవేత్తలు ఎదగాలని మహిళలకు ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, ఎంపీటీసీ కొమ్మ.రమ్మ,ఉపాధ్యక్షులు లక్కో నాగేశ్వరరావు మజ్జి, ప్రధాన కార్యదర్శి, బొడ్డ శ్యామ్, సీనియర్ నాయకులు పాడి బాలన్న, తాడేపట్టు సూపర్ సర్పంచ్ సోమేలి.లక్ష్మయ్య, టిఎన్ఎఫ్ నాయకులు శంకర్ నాయుడు, వెలుగు సీసీలు, వివో ఏలు, ట్రైకర్ లబ్ధిదారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, పిల్లలు సమాజానికి మూల స్తంభాలు

- పాడేరు డి.ఎస్.పి అభిషేక్

**పాడేరు,ఏప్రిల్8, ప్రభాతవార్త**




అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పాడేరులో మహిళలు పిల్లలు భద్రతపై జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడేరు డిఎస్పీ అభిషేక్ మాట్లాడుతూ మహిళలు, పిల్లలు సమాజానికి ఆధారస్తంభాలు. ఒక సమాజం అభివృద్ధి చెందాలంటే అక్కడ మహి ళలు, పిల్లలు సురక్షితంగా ఉండాలి. వారి భద్రతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత. ముఖ్యంగా పోలీస్ శాఖగా వారి రక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామన్నారు.. ప్రస్తుతం మహిళలపై వేధిం పులు, బాలలపై దాడులు, సైబర్ నేరాలు పెరుగుతున్నాయన్నారు.. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మహిళలు, పిల్లల రక్షణ కోసం అనేక చట్టాలను అమలు చేసిందనీ. ఉదాహరణకు: మహిళల రక్షణ కోసం పిల్లలపై లైంగిక నేరాలను అరికట్టేందుకు పో క్స్ యాక్ట్ అత్యవసర సహాయం కోసం పోలీస్ అత్యవసర సేవల కోసం డ్వీ 112 మరియు శక్తి యాప్. తల్లిదండ్రులు తమ పిల్లలపై శ్రద్ధ వహించాలి. పిల్లలు ఎవరితో మాట్లాడుతున్నారు? సోషల్ మీడియాను ఎలావాడుతున్నారు? అన్న విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. పిల్లలకు"గుడ్ టచ్ – బ్యాడ్ టచ్" గురించి అవగాహన కల్పించాలి. మహిళలు కూడా భయపడకుండా ముందుకు రావాలి. ఏదైనా అన్యాయం జరిగితే వెంటనే పోలీసుల కు ఫిర్యాదు చేయాలి. మీ రక్షణకు మేమున్నాము. పోలీస్ శాఖగా మేము పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళల, పిల్లల భద్రత కోసం కృషి చేస్తున్నాము. సమాజం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే నేరాలను పూర్తిగా అరి కట్టగలం. కార్యక్రమంలో పాడేరు సిఐ దీనబంధు, పాడేరు ఎస్ఐ పాపి నాయుడు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా.. రోగులకు రొట్టెల పంపిణీ

**కొయ్యూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



టీడీపీ నేత గోవింద్ మాస్టారు పుట్టినరోజు వేడుకలను మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు ఆధ్వర్యకేంద్రంలో రోగులకు, బాలింతలకు రొట్లు, పాలు,పళ్ల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రత్నంపేట మాజీ సర్పంచ్ శంకర్రావు కో క్లస్టర్ ఇంచార్జ్ కీర్తి కుమార్. రావణాపల్లి యూనిట్ ఇంచార్జ్ లోత సింహాచలం కొయ్యూరు యూనిట్ ఇంచార్జ్ బుదరాళ్ల పండు, బకులూరు గ్రామ కమిటీ అధ్యక్షులు పొట్టిక అర్జున్ రావు నల్లగొండ బూత్ కన్వీనర్ పాంగి భీమరాజు బూదరాళ్ల బూత్ కన్వీనర్ లోచల రమణ, రమణజీ,మరియు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దోమతేరలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

**పాడేరు,ఏప్రిల్8, ప్రభాతవార్త:**

బుధవారం పాడేరు మండలం మినుములూరులో జిల్లా కలెక్టర్ టి.నిశాంతి పర్యటించారు. మినుములు. పిహెచ్ పరిధిలో గల కందమామిడి సెంటర్ వద్ద దోమతెరలు కలెక్టర్ టి నిశాంతి. పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, స్థానికులు పాల్గొన్నారు.



## యధావిధిగా మీకోసం రెవిన్యూ క్లినిక్ కార్యక్రమం

- 1100 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా అర్జీల స్వీకరణ: జిల్లా కలెక్టర్ నిష్నాతి.టి

**పాడేరు, ఏప్రిల్8, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ టి నిష్నాతి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. జిల్లాలో ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రతి శుక్రవారం నిర్వహించే విధంగా ఈనెల 10 వ తేదీన నిర్వహించనున్న గ్రీవెన్స్ మీకోసం, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమం యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి. నిశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి నీలకంఠరావు, ఇన్చార్జ్ ఆర్డిఓ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎంవీఎస్ లోకేశ్వరరావు అర్జీదారుల నుండి వినతులను స్వీకరిస్తారని, అదేవిధంగా డివిజనల్, మండల స్థాయిలో కూడా ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు పాల్గొంటారని పాల్గొంటారని తెలిపారు . ఈ కార్యక్రమం ద్వారా అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి అర్జీ దారుని సమస్యను బట్టి సంబంధిత శాఖ అధికారులకు ఎండర్స్ చేసి అర్జీను బదిలీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయిలో జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, మండలలో తాసిల్దార్లు, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రజలు తమ ఫిర్యాదులను మీ కోసం వెబ్సైట్ ఆన్లైన్ ద్వారా కూడా ఫిర్యాదు చేసుకోవచ్చని, అలాగే 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా అర్జీలు నమోదు చేసుకునే అవకాశం ఉందని, ఈ టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా అర్జీ యొక్క స్థితిగతులను తెలుసుకోవచ్చన్నారు. పీపుల్స్ ఫస్ట్ ధోరణిలో ప్రజ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య ఇస్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలియజేశారు. అదనంగా పౌర సేవలు మరింత సులభతరం చేయడానికి ఫోన్ 9552300009 వాట్సాప్ నెంబర్ ద్వారా సేవల అందుబాటులో ఉన్నాయని ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## సాదాసీదాగా ఉపాధిపై ప్రజా వేదిక పంచాయతీల వారీగా, శాఖల వారీగా జరిగిన పనులపై సమీక్ష

**కొయ్యూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై నిర్వహించిన ప్రజా వేదిక సాదాసీదాగా సాగింది. మండలంలో 17వ విడతగా సాగిన ఈ ప్రజా వేదికలో 2024 సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుండి, 2025 మార్చి నెలాఖరు వరకు మండలంలో గ్రామీణ ఉపాధి హామీ, పంచాయతీ రాజ్, టి డబ్ల్యూ ఈ డి, ఎస్ఎంఐ, టీ. ఫారెస్ట్ మొదలగు శాఖల వారీగా సాగిన రూ. 40,34,92,819 లు విలువగల 3399 పనులపై గత కొన్ని రోజులుగా సాగిన సామాజిక తనిఖీలపై బుధవారం ప్రజావేదిక నిర్వహించారు. కొన్ని పంచాయితీలలో జరిగిన కొద్దిపాటి అవకతవకలకు సంబంధించి వారం రోజుల్లో రికవరీ చేయనున్నట్టు అధికారులు వివరించారు. ఈ ప్రజా వేదిక కార్యక్రమంలో దుమాపిడి విద్యాసాగర్, ఎపిడి లాలం సీతయ్య, ఏపీవో అప్పలరాజు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## మాజీఎమ్మెల్యే సోదరుడితో
# రేవళ్ల సర్పంచ్ వివాహ సంబంధం..?

**కొయ్యూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



ఎట్టకేలకు మండలంలోని రేవళ్ల పంచాయితీ టీడీపీ తాజా మాజీ సర్పంచ్ జనుమూరి వెంకటలక్ష్మి వివాహం ఖరారైంది. రంపచోడవరం టీడీపీ మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి సోదరుడు సూర్యనారాయణ రెడ్డి తో తాజా మాజీ సర్పంచ్ వెంకటలక్ష్మి వివాహం ఖరారు అయినట్టు, ఈ మేరకు బుధవారం ఇరుపక్షాల పెద్దల భోజనాల సాంప్రదాయ ప్రక్రియ కూడా పూర్తయినట్టు సోషల్ మీడియాలో ఫోటోలతో సన్నిహితులు, స్నేహితులు హల్ చల్ చేస్తున్నారు. సర్పంచ్ గా ఉన్న ఐదేళ్లపాటు కుదరని వివాహ సంబంధం, తాజాగా మాజీ అయిన వెంటనే వివాహ సంబంధం కుదరడంపై స్థానికులు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.

## ఏపీడబ్ల్యూజే జాతీయ కార్యవర్గ సభ్యులు కూన అజయ్ బాబుకు ఘన సత్కారం

**పాడేరు,ఏప్రిల్8, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ విశాలాంధ్ర ఎగ్జిక్యూటివ్ఎడిటర్, ఏపీడబ్ల్యూజే జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరుకు విచ్చేసైన కూన అజయ్ బాబు జిల్లాలోని విశాలాంధ్ర విలేకరులు, అల్లూరి జిల్లా ఏపీడబ్ల్యూజే జిల్లా సభ్యుల బృందం ఆయనకు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఏపీడబ్ల్యజే ప్రతిందులు జాతీయ కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు కు పూల బొకేలను అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కూన అజయ్ బాబు మాట్లాడుతూ అల్లూరి జిల్లా వ్యాప్తంగా ఏపీడబ్ల్యూజే సంఘాన్ని మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. విలేకరుల హక్కులు, చట్టపరమైన రక్షణ కోసం తాను నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే, వెంటనే అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.నాగరాజు, సీనియర్ జర్నలిస్ట్ పి .సత్యనారాయణ, పాడేరు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు రాజేష్,జ్ఞానప్రకాష్, కొండలరావు,జోషి విశాలాంధ్ర ప్రతినిధులు కృ ష్ణజిల్లా కార్యవర్గ సభ్యులు, స్థానిక విలేకరులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకోవాలి

- అంకితభావం, నిభద్దత, క్రమశిక్షణతో కూడిన పనితనం వల్లనే గుర్తింపు. జిల్లా కలెక్టర్ టి.నిశాంతి

**పాడేరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

మండల రెవెన్యూ అధికారులు మండల స్థాయిలో నిరంతరం అందుబాటులో ఉండాలని, ప్రభుత్వం చేపడుతున్న విభిన్న కార్యక్రమాలలో కింది స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణలో క్రమశిక్షణతో కూడిన పనితనంతో వ్యవహరించడం వలన సమస్యలు వేగవంతంగా పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ టి. నిశాంతి చూచించారు . బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ సిబ్బందితో గత 22 నెలల కాలంలో జిల్లాలో పరిష్కరించబడిన , పెండింగ్ లో ఉన్న రెవెన్యూ సంబంధిత సమస్యలపై ఎజెండాతో 25 అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ అధికారులందరూ అంకుటిత దీక్షతో నిరంతరం కష్టపడి పని చేయడం , ప్రజల యొక్క సమస్యలు పరిష్కరించడం ద్వారా సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని, ప్రతి గ్రామంలో సమస్యలను పరిష్కరించడానికి గ్రామస్థాయిలో గ్రామ సభలు నిర్వహించడం ద్వారా పెండింగ్ లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించుటకు అవకాశం లభిస్తుందన్నారు. మండల కేంద్రంలో, గ్రామ కార్యాలయాల్లో ఆ మండలానికి గ్రామానికి సంబంధించిన ప్రభుత్వ భూములు, అటవీ భూములు, జీరాయితీ భూముల తో కూడిన సమగ్ర సమాచారం సమాచారంతో కూడిన రెవెన్యూ మ్యాప్ లను, రికార్డులను సిద్ధం చేసి ఉంచాలన్నారు. గతంలో ఆయా మండలాల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు సిద్ధం చేసి నిరుపయోగంగా ఉన్న భూముల రికార్డులను అందుబాటులో ఉంచాలన్నారు. న్యాయస్థానాల ద్వారా వచ్చే ఆదేశాలను తూచ తప్పకుండా పాటించి నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రజలతో నిరంతరం మమేకం అవడం ద్వారా సమస్యలకు పరిష్కారాలు వేగవంతంగా లభిస్తాయన్నారు. నిర్దేశించిన గడువులోగా సేవలను అందించడం ద్వారా అభివృద్ధిలో జిల్లా పనితీరు మెరుగు పడుతుందన్నారు. మండల స్థాయిలో, గ్రామస్థాయిలో ఉన్న సిబ్బందికి సమస్యలు పరిష్కరించడానికి జిల్లా అధికార యంత్రాంగం ద్వారా నిర్దేశించిన ప్రణాళికను అందించడం జరుగుతుందని, సిబ్బంది వారి పనితీరును మెరుగుపరుచుకోవడానికి చట్టాలు పైన, నియమ నిబంధన పైన, ప్రభుత్వ జీవోలు పైన, ఉత్తర్వులు పైన స్పష్టమైన మార్గ నిర్దేశకాలు జారీ చేయడంతో పాటు శిక్షణలు అందించడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలలో వచ్చే సమస్యలను సంబంధిత ఫిర్యాదు దారులతో నేరుగా మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేయడం ద్వారా వేగముగా పరిష్కారం లభిస్తుందన్నారు. రెవిన్యూ సిబ్బంది ఫోన్ కాల్స్ ద్వారా, మెసేజెస్ ద్వారా అర్జీ దారునితో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ సమాచారాన్ని జిల్లా పిజిఆర్ఎస్ సెల్ కు చేరవేయాలన్నారు. ప్రతి శుక్రవారం జిల్లా కేంద్రంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మండల రెవెన్యూ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుటకు జిల్లా స్థాయిలో రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేయడం జరిగిందని మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలకు పరిష్కారం కొరకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐవీఆర్ఎస్ కాల్స్ లలో ప్రజల సంతృప్తి స్థాయి పెంచే విధంగా వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించి సంతృప్తి స్థాయి పెంచే విధముగా చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ రికవరీ యాక్ట్ లో నిబంధనలకు లోబడి అధికారులు పనిచేయాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్నటువంటి సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్స్ గ్రామస్థాయిలో పూర్తి చేసి కుల ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయాలన్నారు. పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ సకాలంలో పూర్తి చేయాలని, పాసు పుస్తకంలో దొర్లిన తప్పులను సరి చేయాలన్నారు. ప్రతి రెవెన్యూ రికార్డును ఆన్లైన్ నందు పొందుపరచాలని, నూతన గృహ లబ్ధిదారులకు పట్టాలు అందించడానికి లేఅవుట్లలో ఖాళీగా ఉన్న ప్లాట్లను సిద్ధం చేయాలన్నారు. ఆక్రమణకు గురవకుండా ప్రభుత్వ భూములను విధిగా కాపాడాలనీ, రీ సర్వే, మ్యుటేషన్స్ చేసేటప్పుడు పాత రికార్డులను విధిగా తనిఖీ చేయాలన్నారు. చౌక ధరల దుకాణాల ద్వారా ప్రతి ఒక్క లబ్ధిదారునికి బియ్యం సక్రమంగా అందే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని సివిల్ సప్లై అధికారులకు ఆదేశించారు. ప్రతి ఓటరును పోలింగ్ కేంద్రంతో మ్యాపింగ్ చేయాలని, జనగణనను సక్రమంగా నిర్వహించుటకు కింది స్థాయిలో ఏర్పాటు పకడ్బందీగా చేయాలన్నారు. జిల్లాలో రహదారుల అభివృద్ధికి పెండింగ్ లో ఉన్నటువంటి భూ సమీకరణ సమస్యలను ఆయా శాఖల అధికారులతో మాట్లాడి అనుమతులు వేగంగా మంజూరు అయ్యే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, జిల్లా ఇంచార్జ్ డిఆర్ఓ కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నీలకంఠ రావు, పాడేరు ఇంచార్జ్ ఆర్డిఓ ఎంవిఎస్ లోకేశ్వరరావు, కలెక్టరేట్ ఏవో ప్రసాదరావు, ఏ సెక్షన్ సూపరింటెండెంట్ లక్ష్మణరావు, జిల్లా భూ రికార్డులు మరియు సర్వే అధికారి, వివిధ మండలాల నుంచి వచ్చిన మండల రెవెన్యూ అధికారులు, డీటీలు, సర్వేయర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి ఆలయం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేలకు ఆహ్వానం

( ఎస్ రాయవరం ఏప్రిల్ 8 ప్రభాత వార్త )



మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి ఆలయంను ఈ నెల 26వ తేదీ ప్రారంభోత్స కార్యక్రమంకు హాజరు కావాలని భీమిలి నియోజక వర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, శాసనసభ్యులు వంశీకృష్ణ ను, బుధవారం కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వారినిఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు బొలిశెట్టి గోవిందరావు, కొమ్ము జగదీష్, వాసం ఏసు సోమిరెడ్డి ఆది నాగ మణికుమార్, దుబాస్ కాశి, శ్యామ్. మనోజ్ తదితరులు ఉన్నారు.

## క్రీడల్లో అనకాపల్లి పోలీస్ సత్తా ఆల్ రౌండ్ ఛాంపియన్‌గా నిలిచిన ఆర్మ్డ్ రిజర్వ్ మహిళా కానిస్టేబుల్ పావని కుమారి

**అనకాపల్లి, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త):**



అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖకు చెందిన ఆర్మ్డ్ రిజర్వ్ మహిళా కానిస్టేబుల్ లింగేటి పావని కుమారి క్రీడా రంగంలో అద్భుత ప్రదర్శనతో జిల్లా పోలీస్ ఖ్యాతిని జాతీయ స్థాయికి చేర్చారు. ఇటీవల నిర్వహించిన జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025 లో ఆమె అసాధారణ ప్రతిభ కనబరిచి. మహిళల ఆల్ రౌండ్ ఇండివిడ్యువల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. ఈ క్రీడా పోటీల్లో పావని కుమారి వివిధ విభాగాల్లో తన బహుముఖ ప్రజ్ఞను చాటుతూ మొత్తం 7 పతకాలను సాధించారు. 100 మీటర్ల పరుగు పందెం, 200 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్, షార్ట్ పుట్, జావిలిన్ త్రో, డిస్కస్ త్రో షటిల్ బ్యాట్మెంటన్, పావని కుమారి గతంలో కూడా జాతీయ స్థాయిలో తన సత్తా చాటారు. ఆల్ ఇండియా జూనియర్ నేషనల్ 100 మీటర్ల విభాగంలో , ట్రాయతలిన్ లో పతకాలు సాధించడమే కాకుండా 2018లో ఆల్ ఇండియా యూనివర్సిటీస్ 2024లో జరిగిన ప్రతిష్టాత్మక ఆల్ ఇండియా పోలీస్ మీట్ లో కూడా జిల్లా తరపున పాల్గొని తన ప్రతిభను నిరూపించుకున్నారు. విజయ కేతనం ఎగురవేసిన పావని కుమారిని విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పావని కుమారి సాధించిన ఈ విజయం తోటి సిబ్బందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని రాష్ట్ర, జాతీయ పతకాలు సాధించి జిల్లా పోలీస్ శాఖకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ వ్యవస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, మన్మథరావు, రమణమూర్తి, సంజీవరావు , పోలీస్ సిబ్బంది పావని కుమారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## భూగర్భ జలాల పరిరక్షణపై ప్రజల్లోనూ చైతన్యం కలిగించాలి

### - ఎంపీపీ రాజాన శేషు

**ఎలమంచిలి, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:**






భూగర్భ జలాల పరిరక్షణపై ప్రజల్లోనూ చైతన్యం కలిగించాలని అప్పుడే భవిష్యత్ తరాలకు భరోసా కలుగుతుందని ఎంపీపీ రాజాన శేషు అన్నారు. బుధవారం జలధార జలహారతి కార్యక్రమంలో భాగంగా వంద రోజుల కార్యాచరణను కార్యక్రమాన్ని మండల పరిషత్ సమావేశ మందిరంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ రాజాన సూర్య చంద్ర శేష గిరి రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చెరువులలో పూడికతీత పనులు, షట్టర్ల మరమ్మతులను గుర్తించి, వాటిని సక్రమంగా చేపట్టి పూర్తిచేయడం అవసరమని తెలిపారు. ఈ చర్యల ద్వారా చెరువుల్లో నీటి నిల్వ సామర్థం పెరిగి, భూగర్భ జలాల పెరుగుదలకు దోహదపడుతుందని అన్నారు. ఈ సమావేశానికి ఎంపీడీఓ శ్రీ కె.ఎస్. కొండలరావు, ఇరిగేషన్ ఇంజనీర్ ప్రేమ్ కుమార్, మండల స్థాయి అధికారులు, 11 మంది నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, గ్రామ పంచాయతీలకు నియమతులైన ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## త్రాగునీరు,విద్యుత్ తో పాటు సాగునీరుకు ప్రాధాన్యత

**మాకవరపాలెం ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



పంచాయతీ పరిధిలో తాగునీరు విద్యుత్తు సరఫరా పారిశుద్ధం తో పాటు సాగునీరు కాలువల సైతం అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని,ప్రత్యేక అధికారి (మండల ఇంజనీర్) సోమశేఖర్ అన్నారు.ఈమేరకు బుధవారం మండలంలోని ముసిడిపాలెం, బూరుగుపాలెం,తాడపాల, తూటిపాల పంచాయతీలకు ప్రత్యేక అధికారిగా సోమశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముసిడిపాలెం పంచాయతీలో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా వ్యవసాయ పొలాలకు నీరు అందించే సాగునీటి కాలువలు చెరువులు, మధుమలు మరమ్మత్త చేసేందుకు ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందన్నారు. గ్రామస్తులు అవసరాల మేరకు ప్రాధాన్యత క్రమంలో పనులు అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మరిముఖ్యంగా సాగునీటికి సంబంధించి రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శిథిలమైన చెక్‌డాములు పూడుకు పోయిన కాలువలు మరమ్మతులు చేపట్టి రైతుల సాగుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.పంచాయతీ పరిధిలో తొలి ప్రాధాన్యతగా మంచినీటి సరఫరా, విద్యుత్, పారిశుద్ధం మెరుగుకు అవసరమైన కార్యక్రమాలు తక్షణమే చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. గ్రామ సభలో మహిళ మాట్లాడుతూ కుళాయిలు సరిగ్గా లేకపోవడంతో మంచినీరుకు ఇబ్బంది కలుగుతుందని ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన సోమశేఖర్ వెంటనే మంచినీటి సమస్య పరిష్కరించాలని కార్యదర్శి ఆదేశించారు. కార్యక్రమంలో ముసిడిపాలెం పంచాయతీ టిడిపి సీనియర్ నాయకులు లగుడు శ్రీనివాసరావు, రుత్తల రమణమ్మ, పంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామ పెద్దలు పైల రమణ, లగుడు గోవింద, అధిక సంఖ్యలో ప్రజలు మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ముసిడిపాలెంలో లగుడు శ్రీనివాసరావు రమణమ్మ, బూరుగుపాలెంలో మాజీ సర్పంచ్ వబ్బలరెడ్డి రమణ, కేతిరెడ్డి చిరంజీవి,ప్రత్యేక అధికారి సోమశేఖర్ ను ఆహ్వానిస్తూ సాలువతో సత్కరించారు. బూరుగుపాలెం పంచాయతీ కార్యదర్శి రమేష్ అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## సైకిల్‌ను ఢీ కొట్టిన లారీ, వ్యక్తి మృతి..

**నక్కపల్లి రూరల్ : (ప్రభాతవార్త )**



నక్కపల్లి జాతియ రహదారి పై సైకిల్ పై వెల్తున్నా వ్యక్తిని లారీ డీ కోటడం తో ఆ వ్యక్తి మృతి చెంధాడు.బుధవారం హెటిరో పరిశ్రమ కాంట్రాక్టర్ దగ్గర పని చేస్తున్నాడు.తన సొంత పని మీద సైకిల్ పై నక్కపల్లి వచ్చి తిరిగి వెళుతుండగా బంకు ఎదురుగా తుని నుంచి వైజాగ్ వైపు వెళ్తున్న లారీ ఢీ కొట్టింది.స్థానిక 50పడకల ఆస్పత్రికి తీసుకు వెల్లగా వైద్యులు పరిక్షించి చనిపోయాడని తెలిపారు.మృతుడు లకే రామ్ బక్షి(50) ,తోరభుడి గ్రామం,నౌపడజిల్లా ఒడిశా రాష్ట్రం కు చెండినవాడు. కేసు నమోధు చెసి ధర్యాప్తు చెస్తున్నామనిపోలీసులు తెలిపారు.

## జలఉత్సవ్‌లో నీటి ప్రమాణీత... సాగునీటికి చేయూత

### - ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

**గొలుగొండ ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



జల ఉత్సవ ద్వారా నీటి ప్రామాణ్యతను పాటిస్తూ.. సాగునీటికి ప్రాధాన్యతను కల్పిస్తూ... గ్రామాల్లో అందుతున్న తాగునీరు సురక్షితగా ఉండే విధంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల పరిషత్ లో ఒక్కరోజు కార్యక్రమం నిర్వహించారు. జల ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ లో నిర్వహించిన సమీక్షతోపాటు నీటి ప్రమాణిత శిక్షణ తరగతి పై ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ప్రత్యేక అధికారుల పాలనపై మండలంలో 27 గ్రామపంచాయతీలకు జోగుంపేట, ఎర్రవరం, ఏటి గైరంపేట, గుండుపాల, పాత మల్లంపేట ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏ ఎల్ పురం, చీడిగుమ్మల, గొలుగొండ, పప్పుశెట్టిపాలెం, పాకలపాడు పంచాయతీలకు తాహశీల్దార్ కె నూకరాజు,, కొత్త మల్లంపేట, కొంగ సింగి పంచాయతీలకు మండల పరిషత్ ఏవో మహేష్, చోద్యం, కొత్త ఎల్లవరం,కసిమి,సాలికమల్లవరం, పాతకృష్ణాదేవిపేటలకు డిప్యూటీ తహసిల్దార్ చైన్లు, అమ్మపేట,సిహెచ్ నాగ పురం, చిన్నయ్యపాలెం పంచాయతీలకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాహుల్, గాదంపాలెం, లింగం దొరపాలెం, లింగంపేట, కంఠవరం పంచాయతీలకు ఇరిగేషన్ ఏఈ రవి కిరణ్, కొమిర పుత్తడిగైరంపేట పంచాయతీలకు వ్యవసాయ శాఖ ఏవో సుధారాణి లను ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులు అందాయని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ముందుగా జల ఉత్సవ్ పై మాట్లాడుతూ సాగునీటికి తగిన ప్రాధాన్యత కల్పిస్తూ వందరోజుల ప్రణాళిక ద్వారా ప్రాముఖ్యత కలిగిన పనులకు ప్రణాళిక రూపొందించడంపై సమీక్షించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు సమస్యలు తలెత్తకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సమస్యలపై తక్షణం స్పందించాలని ఈ సందర్భంగా సూచించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో అందిస్తున్న తాగునీరు ప్రామాణిక కొలమానంపై ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణ తరగతి నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిలో చేర్పించండి..

### - గొలుగొండ ఉపాధ్యాయులు ఇంటింటా ప్రచారం

**గొలుగొండ ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



వచ్చే విద్యా సంవత్సరంలో మా పాఠశాలలో విద్యార్థులు చేర్పించాలంటూ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటా ప్రచారం చేసి విద్యార్థుల తల్లిదండ్రులను కలుస్తున్నారు. 2026 27 విద్యా సంవత్సరమునకు ప్రభుత్వ పాఠశాల అడ్మిషన్ల కొరకు మోడల్ ప్రైమరీ పాఠశాల గొలుగొండ ప్రధానోపాధ్యాయులు దాసు, బాలకృష్ణ పాంప్లేట్లతో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజనం, ఇంగ్లీష్ మీడియం మరియు సహపాఠ్య కార్యక్రమాలు, ఇతర మౌలిక వసతులు గురించి తెలియజేస్తున్నారు. గొలుగొండ గ్రామం తో పాటు, బుడ్డడపాడు, చంద్రయ్యపాలెం గ్రామాలు తిరుగుతూ బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ బడిలో చేర్పించాలని అర్జిస్తున్నారు. ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల యొక్క పనితీరు, ఉపాధ్యాయుల అర్హతలు మొదలైనవి చెబుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకు మీ వంతు సహకారం అందించాలని ఉపాధ్యాయులు పాఠశాలలో కొత్త విద్యార్థులను చేర్చేందుకు వేసవి సెలవులకు ముందే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

## రేవుపోలవరం నుండి బంగారమ్మపాలేం తారురోడ్డును తనిఖీ చేసిన క్వాలిటీ కంట్రోల్ అధికారి ఎస్ ఇ సత్యనారాయణ

( ఎస్ రాయవరం ఏప్రిల్ 8 ప్రభాతవార్త )



మండలంలోని రేవు పోలవరం గ్రామం నుండి బంగారమ్మ పాలెం వరకు ఇటీవల నూతనంగా ఏర్పాటుచేసిన తారు రోడ్డును క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీ చేశారు. విజయవాడకు చెందిన క్వాలిటీ కంట్రోల్ ఎస్ఇ టి. సత్యనారాయణ రోడ్డు నిర్మాణం చేసిన పనులను పరిశీలించి నమూనాలు సేకరించారు. సుమారు కోటి 60 లక్షల ప్రతిపాదనతో రోడ్లు భవనాల శాఖ టెండర్లు పిలవడంతో ఈ రోడ్డును సదరు కాంట్రాక్టర్ నిర్మించడం జరిగింది .తనిఖీ సమయంలో కాంట్రాక్టర్ కు పలు సూచనలు సలహాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో విశాఖపట్నం క్వాలిటీ కంట్రోల్ బృందం డిఈ వేణుగోపాల్, ఏఈలు శ్రీధర్ , కృష్ణారావు ,రాము ,స్థానిక ఆర్ అండ్ బి డిఈ నరసింహమూర్తి, ఏఈ సత్యవేణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిచెన్ల పేరిట కార్మికుల ఉపాధిని దెబ్బతీయొద్దు :సిఐటియు

(రాంబిల్లి ఏప్రిల్ 08 ప్రభాతవార్త)




రాంబిల్లి మండల కేంద్రంలో స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో స్మార్ట్ కిచెన్ల పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పి మా పొట్టలు కొట్టొద్దని మధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు, స్మార్ట్ కిచెన్ల పేరుతో ప్రభుత్వాలు మరియు ప్రైవేట్ సంస్థలు చేపడుతున్న మార్పులు భోజన కార్మికుల ఉపాధి పై తీవ్రమైన ప్రభావం చూపుతుందని సిఐటియు జిల్లా కార్యదర్శి జి. దేవుడు నాయుడు అన్నారు, సాంకేతికతను ప్రోత్సహించడం అవసరమే అయినప్పటికీ కార్మికుల జీవనోపాధిని హరించే విధంగా ఉండకూడదని సంఘం స్పష్టం చేసింది, సాంప్రదాయ వంటశాలల స్థానంలో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ లు ఏర్పాటు చేయడం వలన పెద్ద సంఖ్యలో వంట మనుషులు, సహాయకులు, సరఫరా కార్మికులు తమ ఉపాధిని కోల్పోతారన్నారు, స్మార్ట్ కిచెన్ లు అమలు చేసే ముందు కార్మిక సంఘాలతో చర్చలు జరపాలని ఉపాధి కోల్పోయే వారికి ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించాలని కోరారు, అభివృద్ధి పేరుతో కార్మికులను పక్కనపెట్టి సాంకేతికతను ప్రోత్సహించి మానవ విలువలు, ఉపాధి భద్రత లేకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు, పేద, మధ్యతరగతి పిల్లలకు నాణ్యమైన వేడివేడి భోజనం ఇవ్వాలి అంటే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారానే అందుతుందని, స్మార్ట్ కిచెన్ల పేరుతో ప్రైవేట్ స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పితే పిల్లలకు భోజనం అందకపోగా అనారోగ్యం పాలవుతారని మండిపడ్డారు, ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి. కాశయ్య, ఎండిఎం నాయకులు నూకరత్నం, నరసింహమూర్తి, రామలక్ష్మి, చింతకాయల గంగమ్మ, వై. అప్పలనరస, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జనాభా లెక్కల నమోదుపై.. సిబ్బందికి మూడు రోజులు మూడు విడతల శిక్షణ

**గొలుగొండ ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

త్వరలో ప్రారంభం కానున్న జనాభా లెక్కల నమోదు కార్యక్రమంలో భాగంగా సిబ్బందికి మూడు విడతలుగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ కాకర నూకరాజు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులను చీడిగుమ్మల పాఠశాలలో ఏర్పాటు చేశామన్నారు. మూడు విడతలుగా జరిగే ఈ శిక్షణా తరగతుల్లో జనాభా లెక్కల నమోదు పూర్తిస్థాయి సమాచారం సేకరణ ఉంటుందని వీటిపై సిబ్బందికి శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పిస్తామని అన్నారు.

## లాలం బాస్కరరావు చారిటబుల్ ట్రస్ట్ నుండి పింఛను పంపిణీ

(రాంబిల్లి ఏప్రిల్ 08 ప్రభాతవార్త)



రాంబిల్లి మండలం చిన్న కలవలపల్లి, వాడ నరసాపురం, కొప్పు గుండు పాలెం గ్రామాల్లో మంచానికి పరిమితమైన దివ్యాంగులకు ఎన్టీఆర్ పెన్షన్ రూ 6వేలు తో పాటు లాలం భాస్కరరావు చారిటబుల్ ట్రస్ట్ నుండి ఒక్కొక్కరికి రూ 1500 చొప్పున సుమారు 20 మందికి పంపిణీ చేశారు, ప్రభుత్వం వీరికి రూ 15 వేలు పెన్షన్ మంజూరు చేసేంతవరకు ప్రతి నెల మా చారిటబుల్ ట్రస్ట్ నుండి రూ1500 చొప్పున అందిస్తామని రాంబిల్లి మండల టిడిపి అధ్యక్షుడు లాలం భరత్ చెప్పారు, ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ జల్లి. ఆదిరెడ్డి, యూనిట్ ఇంచార్జ్ శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షుడు పి. బాబురావు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూకాంబిక జాతరలో తోలుబొమ్మలాట సందడి

### - సుందరకాండ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ

**అనకాపల్లి ఏప్రిల్ 8 (ప్రభాతవార్త)**



ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి రాష్ట్ర జాతర మహోత్సవాలు లో భాగంగా అనకాపల్లిలో 23వ రోజుకు చేరుకుని వైభవంగా కొనసాగుతున్నాయి. శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో, జనసేన పార్టీ ఇన్చార్జ్ రామ్‌కీ పర్యవేక్షణలో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.బుధవారం సాయంత్రం ఎన్టీఆర్ మైదానంలో నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో కాకినాడ బృందం తోలుబొమ్మలాటలో రామాయణంలోని సుందరకాండను అద్భుతంగా ప్రదర్శించింది. సుమారు గంటన్నర పాటు సాగిన ఈ ప్రదర్శన జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. అనంతరం విశాఖపట్నం నుంచి వచ్చిన కళాకారులు నాట్యాచార్యులు కనకమహాలక్ష్మి ఆధ్వర్యంలో ప్రదర్శించిన వరసిద్ధి వినాయక కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను మరింత ఉత్సాహపరిచాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దాడి బుజ్జి, కాండ్రేగుల శ్రీరామ్, పెంటకోట కిరణ్, ఎల్లపు శ్రీను, గోలి మురళి, కర్రి రామకృష్ణ, కొణతాల సందీప్, కొణతాల మాధవ్, కాండ్రేగుల ఉమా, కాండ్రేగుల వెంకట జగ్గారావు తదితరులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కళాకారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు

## మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల పొట్ట కొట్టొద్దు

(ఎస్ రాయవరం ఏప్రిల్ 8 ప్రభాతవార్త )

మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎంసత్యనారాయణ మాట్లాడుతూ.. స్మార్ట్ కిచెన్ రద్దు




చేయాలని మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని మధ్యాహ్నం భోజనం పథకం కార్మికుల పొట్ట కొట్టొద్దని నినాదాలు చేశారు.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకాన్ని ఎన్ని కష్టాలు నష్టాలు వచ్చినా సకాలంలో బిల్లులు ఇవ్వకపోయినా ప్రభుత్వం మెనూ ప్రకారంగా పిల్లలకి మంచి ఆహారం తిండి ని వండి పెడుతుందని.ఇప్పటివరకు టిడిపి ప్రభుత్వం స్వచ్ఛం ద సంస్థలు ఇస్తావంటే అప్పుడున్న ప్రభుత్వాన్ని మెడల్వంచి కాపాడుకోవడం జరిగిందని ఇప్పుడు కూటమి ప్రభుత్వం అదే బాటలో అక్షయ్ పాత్ర ఇస్కాన్ నవ కంపెనీలకి ఇస్తే మిడ్ డే మిల్స్ కార్మికులందరూ కూడా వీధిన పడే ప్రమాదం ఉందని మధ్యాహ్నం భోజన పథకాన్ని కాపాడుకున్న మల్లి ఇప్పుడు కూటమీ ప్రభుత్వంవలన రావడం జరిగిందని.మల్లి పోరాడి సాధించుకుంటామని చట్టాలని పూర్తిగా నెరవేరం చేయడం కోసం కూటమి ప్రభుత్వం చూస్తుంది.మిడ్ డే మిల్స్ కార్మికులు ఒకరు ఒకరు గ్రామానికి ఒకరు స్కూలు కొక్కరు ఉన్నారని అనుకుంటున్నారేమో రాష్ట్రవ్యాప్తంగా మిడ్ డే మిల్స్ కార్మికుల సత్తా ఏంటో చూపిస్తారని మిడ్ డే మిలస్ కార్మికుల జోలికొస్తే ఊరుకునేది లేదని ఈ కార్యక్రమంలో బత్తుల వరహాలమ్మ,రాము,నాగమణిసత్యవతి,మిర్యాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## అరట్లకోటలో భారీ ఈదురుగాలులకు నేలకొరిగిన బొప్పాయి పంట

### - ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్న రైతు గర్లంక నాగేష్

**పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :**



మండలంలోని అరట్లకోటలో బుధవారం సాయంత్రం భారీ ఈదురుగాలులు కారణంగా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. హఠాత్తుగా పెనుగాలులు వీయడంతో అరట్లకోట గ్రామానికి చెందిన రైతు గర్లంక నాగేష్ కు చెందిన బొప్పాయి పంట పూర్తిగా నేలకొరిగింది. రైతు గర్లంక నాగేష్ 35 సెంట్లు భూమిలో గత ఏడాది జూలై నెలలో బొప్పాయి పంట వేశాడు. తోటకు ఎనిమిది ట్రాక్టర్లు పెంట, ఎనిమిది బస్తాలు గ్రోమోర్ ఎరువు వేశాడు. సుమారు అరవై వేలు రూపాయలు పెట్టుబడి పెట్టాడు. సరిగ్గా పంట కోతకు వచ్చిన సమయంలో భారీ పెనుగాలులకు పంట నేలకొరగడంతో పూర్తిగా నష్టపోయాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని నాగేష్ వేడుకుంటున్నాడు.

## వమ్మవరం గ్రామంలో స్వచ్ఛభారత్ కళాజాత బుర్రకథ

(ఎస్ రాయవరం ఏప్రిల్ 8 ప్రభాతవార్త)



మండలంలో వమ్మ వరం గ్రామంలో బుధవారం స్వచ్ఛభారత్ ఆరోగ్య విషయాలపై కళాజాత బుర్రకథ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశాల మేరకు గ్రామాల్లో మండలంలో ఉన్నటువంటి 28 పంచాయతీల్లో కళాజాత బుర్రకథ నిర్వహిస్తున్నామని కళాకారులు దుర్గాప్రసాద్ తెలియజేశారు. ఈ కళాజాత ముఖ్య ఉద్దేశం తడిచెత్త,పొడి చెత్త పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత మరుగుదొడ్లు డ్రైనేజీల లో మురికి నీరు, చేత్తనిల్వ ఉండకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ముఖ్యంగా ప్రతి ఒక్కరూ ఇంటి పన్నుల బకాయిలు ఎవరైనా కట్టని వాళ్ళు ఎవరైనా ఉంటే మరి ఈ నెలలోనే కట్టుకోవాలని బుర్రకథ రూపంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వై. దుర్గాప్రసాద్ వై.ఎస్ ఉదయం విజయ్ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

9skl13:9skl13.qxd 08-04-2026 21:56 Page 1



## ఏవోబీ సరిహద్దులో ఎక్సైజ్‌శాఖ ఉక్కుపాదం



పాతపట్నం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : ఆంధ్రా, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ నాటు సారా తయారీ, విక్రయాలపై ఎక్సైజ్ అధికారులు ఉక్కుపాదం మోపారు. శ్రీకాకుళం డిప్యూటీ కమీషనర్ డి. శ్రీకాంత్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ పి.రామచంద్రరావు, జిల్లా ఎక్సైజ్ అధికారి సిహెచ్ తిరుపతి నాయు డు ఆదేశాల మేరకు బుధవారం సరిహద్దు గ్రామాలపై ఆంధ్రా, ఒరిస్సా ఎక్సైజ్ అధికారులు ఉమ్మడి దాడులు నిర్వహించారు. ఈ దాడులకు సంబంధించి పాతపట్నం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కోట కృష్ణారావు ఓ ప్రకటనలో వివరాలను వెల్లడించారు. ఒడిశా రాష్ట్ర గంజాం ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ సమన్వయంతో నిర్వహించిన ఈ దాడుల్లో రెండు రాష్ట్రాల అధికారులు పాల్గొన్నారు. అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్లు పి.రామచంద్ర కుమార్, పి.మురళి నేరుగా ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షించారు. శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నం, పలాస, టెక్కలి ఎస్‌హెచ్‌ఓలు, జిల్లా టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సిబ్బంది, ఒడిశా రాష్ట్రానికి చెందిన గజపతి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్, పర్లాఖిముండి రేంజ్ ఇన్‌స్పెక్టర్ మరియు మొబైల్ యూనిట్ సిబ్బందితో కలిసి ఈ సోదాల్లో పాల్గొన్నారు. పాతపట్నం, మెళియాపుట్టి మండలాల సరిహద్దులోని ఒడిశా గ్రామాలైన సింగుపూర్, పెద్ద బురుజోల, చిన్న బురుజోల గ్రామాల్లో ఈ దాడులు జరిగాయి. మొత్తం 10,500 లీటర్ల పులిసిన మోవా ఊటను (సారా తయారీకి ఉపయోగించే పదార్థం) అధికారులు గుర్తించి సంఘటనా స్థలంలోనే ధ్వంసం చేశారు. 1,080 లీటర్ల తయారైన నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ కార్యకలాపాలకు సంబంధించి మూడు కేసులు నమోదు చేశారు. ఈ గ్రామాల నుండి నాటు సారా తయారవుతున్నట్లు ముందస్తుగా అందిన ఇంటెలిజెన్స్ నివేదికల ఆధారంగా ఈ దాడులు చేపట్టామని సిఐ కోట కృష్ణారావు తెలిపారు. సరిహద్దుల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న సారా మాఫియాపై నిఘా మరింత పెంచుతామని, భవిష్యత్తులో మరిన్ని మెరుపు దాడులు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



పాతపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ పరిధిలోని విద్యా, మౌలిక వసతుల అభివృద్ధిపై పలు ముఖ్యమైన ప్రతిపాదనలు మంత్రి లోకేష్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్ళారు. కొత్తూరు మండలం అభలాసింగి గిరిజన గ్రామంలో జిపిఎస్ పాఠశాలకి నూతన భవనం ఏర్పాటు చేయాలని, నివగాం గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనం, కొత్తూరు మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. పాతపట్నం మండలంలోని చాకిపల్లి, గంగువాడ, పలు గ్రామాలలో శిధిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలకు నూతన భవనాలు మంజూరు చేయాలని కోరారు. ఎల్. ఎన్.పేట మండలం శ్యామలాపురంలోని గ్రంథాలయాన్ని శాఖ గ్రంథాలయంగా అప్‌గ్రేడ్ చేయాలని మంత్రిని కోరారు. సదరు అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే గోవిందరావు తెలిపారు. అనంతరం విజయవాడలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కనకదుర్గమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వయోవృద్ధుడుకి ఆశ్రయం కల్పించిన సీతయ్య ఫౌండేషన్



కంచిలి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : 12 సంవత్సరాల క్రితం కాలమైన జీవిత భాగస్వామి, సంతానం లేక, వృద్ధాప్యంలో సేవలు అందిపుచ్చుకోలేక ఒంటరి జీవితం గడుపుతున్న సోంపేటకు చెందిన గుంటుకు రామారావు (75) ఆరోగ్యం సహకరించక ఇరుగు పొరుగు వారు అందించే సహాయంతో రోజులు గడిపిన వయోవృద్ధుడు దీన పరిస్థితిని కాలనీ వాసులు సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమంనకు తెలియజేయగా సహాయం కోసం ఎదురు చూస్తున్న వయోవృద్ధుడు పరిస్థితిని మానవతా దృక్పథంతో స్పందించి బుధవారం వృద్ధాశ్రమంలో ఆశ్రయం కల్పించారు. వయోవృద్ధుడు సేవలో తరించిన సహచర సభ్యులు సానా గణేష్‌కు సీతయ్య ఫౌండేషన్ తరుపున నిర్వాహకులు గుల్ల రమేష్, మోహన్‌లు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.

## అధునాతన సౌకర్యాలతో ద్వారక హాస్పిటల్





ఇచ్ఛాపురం, ఏప్రిల్ 8, ప్రభాత వార్త: స్థానిక గోర్జీ వీధిలో నూతనంగా నిర్మించిన ద్వారకా హాస్పిటల్ అధునాతన సౌకర్యాలతో రోగులకు ఇచ్ఛాపురం పరిసర ప్రజలకు సేవలు అందిస్తుందని హాస్పిటల్ సిఎండి డాక్టర్ ఉలాల శేషుయాదవ్ అన్నారు. బుధవారం ఆసుపత్రి ప్రారంభించారు. సరికొత్త సాంకేతిక శస్త్ర చికిత్స పరికరాలతో పాటు నిష్ణాతులైన ప్రముఖ సూపర్ స్పెషాలిటీ వైద్యులు పర్యవేక్షణలో 24 గంటలు సేవలు అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంపిపి బోర పుష్ప, ఎండి, మాజీ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతి దివ్య, మాజీ వైస్ చైర్మన్ ఉలాల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డిని కలిసిన వైసీపీ నాయకులు



సంతబొమ్మాళి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : వైయస్సార్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగ న్మోహన్ రెడ్డిని బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో సంతబొమ్మాళి మండల వైసీపీ నాయకులు కలిశారు. వైస్సా ర్సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి కోత సతీష్, సంతబొమ్మాళి జడ్పీటీసీ పాల వసంత రెడ్డి, అన్నేపు రామారావు మర్యాదపూర్వకంగా కలిశారు.

## దేవనపురంలో చంద్రమ్మ తల్లి క్రికెట్ టోర్నీ



సీతంపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : దేవనపురంలో శ్రీ చంద్రమ్మ తల్లి 5వ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అన్న దొర బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో యువకుల్లో క్రికెట్ క్రీడా ఎంతో ఉత్సవాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో సీతంపేట స్టేట్ బ్యాంక్ మేనేజర్ ఇ.పరమేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ అప్పారావు, ఐటిడిఎ ఉప విద్యాశాఖ అధికారి పి.నారాయుడు, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు చంటి, అశోక్, పృధ్వీ, రవి, సూరి, తదితరులు పాల్గొన్నారు.

## గోల్‌షాట్ క్రీడాకారుడుకి ఆర్థికసాయం




కంచిలి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : అంతర్జాతీయ గోల్ షాట్ బాల్ పోటీలకు ఏంపికైన శ్రీకాకుళం కవిటి మండలం తొత్తిడిపుట్టుగ గ్రామ క్రీడాకారుడికి పదివేలు ఆర్థిక సహాయం అందించిన ట్రూ హాండ్స్ ఫౌండేషన్.తమిళనా డులో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి గోల్ షాట్ బాల్ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ తరపున పాల్గొన్న శ్రీకాకుళం జిల్లా క్రీడాకారులు జన్ని దేవేంద్ర, వెంకటేష్ తమ ప్రతిభను చాటుకున్నారు. కవిటి మండలం తొత్తిడిపుట్టుగ గ్రామానికి చెందిన జన్ని దేవేంద్ర, అలాగే సారవకోట మండలం సారవకోట గ్రామానికి చెందిన వెంకటేష్ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి అందరి ప్రశంసలు అందుకున్నారు.వారి ప్రతిభను గుర్తించిన ఎంపిక కమిటీ, వారిని దక్షిణ ఆసియా అంతర్జాతీయ గోల్ షాట్ బాల్ పోటీలకు ఎంపిక చేసింది. వచ్చే నెల 24 నుంచి 27 వరకు శ్రీలంకలో జరగబోయే ఈ పోటీలలో వీరు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నా రు.శ్రీకాకుళం జిల్లా ఉద్దాన ప్రాంతం కవిటి మండలం తొత్తిడిపుట్టుగ గ్రామం నుంచి జన్ని దేవేందర్ నిరుపేద కుటుంబం, చిన్నతనంలోనే కిడ్నీ సమస్యతో తల్లిదండ్రులని కోల్పోయి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణంగా మారిందని కంచిలికి చెందిన ట్రూ హాండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. కృష్ణంరాజు అన్నారు. ఫౌండేషన్ సభ్యులు సహకారంతో మరిన్ని సేవాకార్యక్రమాలు చేస్తామని యువతలో సమాజిక బాధ్యత పెరగాలని సభ్యులు సూచించారు. కార్యక్రమంలో కూర్మారావు, కాళీ, అశోక్, కృష్ణ, దసరధ, బాలు, జయప్రకాష్, తొత్తిడిపుట్టుగ యువత పాల్గొన్నారు.

## 21న కలెక్టరేట్ వద్ద ధర్నా : పీఆర్‌టీయూ

వీరఘట్టం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ ఏర్పాటు చెయ్యాలని, పిఆర్సి కమిటీ ఏర్పాటు చేసి, తక్షణమే ఐ.ఆర్ 30 ఇవ్వాలని సిపిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానం తీసుకురావాలని కోరుతూ ఈ నెల 21వ తేదీన కలెక్టరేట్ వద్ద ధర్నా, 25వ తేదీన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పిఆర్‌టియు మండల శాఖ ప్రకటించింది. ఈ మేరకు బుధవారం వారు ప్రకటన విడుదల చేశారు. జీవో ప్రకారం జూనియర్ లెక్చరర్స్‌గా పదోన్నతి కల్పించాలని పెండింగ్ డిఎలు వెంటనే విడుదల చెయ్యాలని, టెట్ పరీక్ష రద్దు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. అలాగే మెమో 57 ప్రకారం డీఎస్సీ వాళ్ళకి పాత పెన్షన్ విధానం వెంటనే అమలు చేయాలని, ఐటీడీఏ గిరిజన ఆశ్రమ, కేజీబీవీ మోడల్ స్కూల్స్‌లో ఉన్న వివిధ సమస్యలు వెంటనే పరిష్కరించాలని వీరఘట్టం పి ఆర్ టి యు మండల అధ్యక్షులు బి.అప్పలనాయుడు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రధానకార్యదర్శి ఎన్.విజయభాస్కర్, అసోషియేట్ అధ్యక్షులు ఎ.శ్రీహరి నాయుడు, గౌరవ అధ్యక్షులు ఎం.అప్పలనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.టి.టి.వి పోలినాయుడు, జి.శ్రీనివాసరావు, పి.అనీల్, యోగేశ్వరరావు మండల కార్యవర్గ సభ్యులు బి.బాబురావు, టి.బాలమురళి, ఎస్.గణేష్, సి.హెచ్.తిరుపతిరావు, కె.రాము, కమలయ్య, ఆర్.వి.గజపతి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుల నిర్బంధం



ఆమదాలవలస, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త) : వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిపై ఆంధ్రజ్యోతి పత్రిక యాజమాన్యం అనుచిరాతలు రాసినందుకు నిరసనగా వైసీపీ పిలుపుమేరకు ఆ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఆంధ్రజ్యోతి పత్రిక కార్యాలయాన్ని ముట్టడించేందుకు వైసీపీ రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో నిరసన చేపట్టేందుకు పార్టీ నాయకులు సిద్ధమయ్యారు. స్థానిక పోలీసులు వైసీపీ నాయకులను వెళ్ళనీయకుండా అడ్డుకున్నారు. పోలీసులు అడ్డుకోవడంతో పోలీసులు తీరును ఎండగడుతూ ఆంధ్రజ్యోతి పత్రికలను దగ్ధం చేశారు. పార్టీ నాయకులు బొడ్డేపల్లి రమేష్ కుమార్, బెవర మల్లేశ్వరరావు, పొడుగు శ్రీనివాసరావుతో పాటు నాయకులు ఉన్నారు.

## ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన




పాతపట్నం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : ఆత్మ సంస్థ సౌజన్యంతో అంతర్రాష్ట్ర క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా సీది, తీమర గ్రామాలకు చెందిన రైతులు ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా రాసూరులోని సెంచూరియన్ యూనివర్సిటీని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన మార్పులు, ప్రయోగాత్మక సాగు పద్ధతులపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. యూనివర్సిటీ ప్రొఫెసర్లు, విద్యార్థులు రైతులకు పలు కీలక అంశాలను వివరించారు. ముఖ్యంగా బ్లాక్ సోల్జర్ ఫ్లై సహాయంతో వ్యర్థాలను నాణ్యమైన ఎరువుగా మార్చే విధానాన్ని క్షేత్రస్థాయిలో ప్రదర్శిం చారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా విత్తనాలు విత్తుకోవడానికి ఉపయోగించే ఆధునిక యంత్రాలైన హ్యాపీ సీడర్, న్యూమాటిక్ సీడర్ వీటి ద్వారా సమయం ఆదా అవ్వడమే కాకుండా, విత్తన పరిమాణం మరియు లోతును ఎలా క్రమబద్ధీకరించు కోవచ్చని వివరించారు. అలాగే పుట్టగొడుగుల పెంపకం, వర్మీకంపోస్ట్ తయారీ, డ్రాగన్ ఫ్రూట్ వంటి వాణిజ్య పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రొఫెసర్లు హర్షకుమార్, ప్రశాంత్ రైతులకు సవివరంగా వివరించారు. యూనివర్సిటీలో విద్యార్థులు చేపట్టిన వివిధ ప్రయోగాత్మక పంటలను రైతులు ఆసక్తిగా తిలకించారు. పాతపట్నం మండల వ్యవసాయ అధికారి కె.యసింహాచలం, గ్రామ వ్యవసాయ సహాయకులు కిరణ్ కుమార్, విద్యార్థులు కార్తీక్, శ్యామ్, ఆశిక్, రైతులు బండి రామారావు, పుచ్చల రామారావు, దండకం కృష్ణ, గేదెల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెగా పాడి పశువుల పంపిణీ

సీతంపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : మండలం చిన్నబగ్గ గ్రామంలో గురువారం జరిగే పశు సంవర్ధక శాఖా నిర్వహించే పశు వైద్య శిబిరం మెగా పాడి పశువుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ హాజరవుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## సకాలంలో శస్త్ర చికిత్స... ఆవుదూడ క్షేమం



కోటబొమ్మాళి, ఏప్రిల్ 8 ప్రభాత వార్త : మండలంలోని నిమ్మాడ పశు వైద్య చికిత్సాలయం పశు వైద్యుడు డాక్టర్ కిరణ్ కుమార్ బుధవారం సంకర జాతి జెర్సీ ఆవును సకాలం లో శస్త్ర చికిత్స చేయడంతో తల్లి దూడ క్షేమంగా బయటపడ్డాయి. వివరాల్లోకి వెళితే జలుమూరు మండలం రావిపాడు గ్రామానికి చెందిన పాడి రైతు ఎద్దంశెట్టి గోవిందరావు వద్దన గల సంకర జాతి జెర్సీ ఆవు మంగళవారం నుండి ప్రసవ వేదనతో ఇబ్బంది పడింది. అక్కడ పశువైద్యులు సాధారణ ప్రసవానికి కావలసిన చికిత్స చేసినప్పటికీ గడచిన 24 గంటలలో ఎటువంటి మార్పు రాలేదు. అందుకు నిమ్మాడ పశువైద్యాధికారిని సంప్రదించగా సంచార పశు వైద్య వాహనము (1962) వైద్యుని సూచన మేరకు పశువుల ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆవును పరిశీలించి చూడగా, దూడ బతికి ఉందని, శస్త్ర చికిత్స చేస్తే రెండూ బతికే అవకాశం ఉందని రైతుకు తెలపగా, అతను అంగీకారం మేరకు శస్త్ర చికిత్స చేసి నిర్వహించి, బతికిన మగ దూడని తీయడం జరిగినది. సకాలంలో చేయడం వల్ల ఆవు, దూడ రెండూ బ్రతికాయని వైద్యుడు రైతుకు తెలియజేశారు.

## నోడల్ బీఆర్సీ సెంటర్ నుంచి నవధాన్యాల విత్తన కిట్లు తయారీ




కోటబొమ్మాళి, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త): ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ పూజారి సత్యనారాయణ ఆధ్వర్యంలో హరిచంద్రపురంలో నవధాన్య విత్తన కిట్స్ తయారు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిపిఎం పూజారి సత్యన్నారాయణ మాట్లాడుతూ కొత్తమ్మ తల్లి ఎఫ్ పి ఓ నుండి నవధాన్య విత్తన కిట్స్‌ను తయారు చేయడం జరిగిందని అలాగే ఇక్కడ జరుగుతున్నటువంటి ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా సిబ్బంది సమక్షంలో ఈ విత్తన కిట్స్‌ను మరియు నవధాన్య విత్తనాల యొక్క ఉపయోగాలను క్షేత్రస్థాయిలో రైతులకు ఏ విధంగా తీసుకువెళ్లాలో కూలంకుషంగా వివరించడం జరిగిందని తెలిపారు. రైతులకు విత్తన కిట్స్ తయారీలోనూ మరియు విత్తనాల మోతాదు విషయంలోనూ రాజీ లేకుండా చేయాలని అన్నారు. గ్రామాలలో బిఆర్సి సెంటర్స్ నుండి ఈ విత్తన కిట్స్ తయారీ మరియు పంపిణీ సక్రమంగా జరిగి నవధాన్య సాగును రైతులుతో అధిక విస్తీర్ణంలో చేయించాలని సిబ్బందికి ఆదేశాన్ని జారీ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం ధనుంజయరావు, స్టేట్ రిసోర్స్ పర్సన్ మస్తాన్ పాల్గొన్నారు.

## మైనర్లు డ్రైవింగ్ చేయడం నేరం



కోటబొమ్మాళి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : మైనర్లు డ్రైవింగ్ చేయడం నేరమని టెక్కలి సబ్ డివిజన్ శక్తి టీం టెక్కలి, కోటబొమ్మాళి హెడ్ కానిస్టేబుళ్లు ఏం.గిరిధర్, డి.శ్రీనివాసరావులు అన్నారు. బుధవారం మండలంలోని పెదహరిశ్చంద్రపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా బాల బాలికలు వారి స్వీయ రక్షణ నిమిత్తం ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనప్పుడు వారికి సహాయంగా పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్లు గూర్చి, మరియు జాతీయ రహదారి గ్రామీణ రోడ్లపై ద్విచక్ర వాహనాలుపై ప్రయాణించేవారు విదిగా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ తీసుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదమని వారు వివరించారు. నేషనల్ హైవే హెల్ప్ లైన్ నెంబర్ 1033, పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్లు 181 మరియు 112 మరియు 1091 నంబర్ల యొక్క వినియోగం గూర్చి, వేధింపులు గృహ హింసా, పోక్సో కేసులు అంతేకాకుండా 1930 సైబర్ మోసానికి గురైనట్లయితే ఈ నంబర్లకు మరియు మాదక ద్రవ్యాలు సరఫరా వినియోగం కోసం 1972 (యాంటీ డ్రగ్స్) మరియు 1098 బాల్య వివాహాలు బాల కార్మికులకు, విద్యార్థులకు కూలంకుషంగా వారికి తెలియజేశారు. కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్ కె.చామంతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూక లక్ష్మణరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# శ్రీకాకుళం వార్త



## తెంబూరు స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని సందర్శించిన నోడల్ అధికారి



పాతపట్నం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : మండలంలోని తెంబూరు స్వర్ణ గ్రామం కార్యాలయాన్ని నోడల్ అధికారి బి.కృష్ణారావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి, స్వర్ణగ్రామం సర్వేలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల సర్వేలను అత్యంత త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా లక్ష్యాలను చేరుకోవా లని, ప్రజలకు సత్వర సేవలు అందించడంలో ఎటువంటి జాప్యం ఉండకూడదని సిబ్బందికి ఆయన స్పష్టం చేశారు. స్థానిక సచివాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని కాగువాడ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా కృష్ణారావు బాధ్యతలు చేపట్టారు. గ్రామంలోని పారిశుధ్యం, తాగునీరు మరియు ఇతర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కృష్ణారావుకు పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. కాగువాడ పంచాయతీతో పాటు కొరసవాడ, బూరగాం పంచాయతీలకు కూడా ఈయన్నే స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారు.

## మహిళలపై రాధాకృష్ణ వ్యాఖ్యలు దుర్మార్గం : రెడ్డిశాంతి




పాతపట్నం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : ఏబీఎన్ రాధాకృష్ణ మహిళల పట్ల చేస్తున్న వ్యాఖ్యలు అత్యంత హేయమని, ఆయనపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి డిమాండ్ చేశారు. బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మీడియా ముసుగులో రాధాకృష్ణ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకే మహిళలపై ఇటువంటి వెటకారపు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. నాయకులను హేళన చేయడం కాకుండా, వారి ఇంట్లోని మహిళలను అవమానించేలా రాయడం ఏ రకమైన జర్నలిజం? అని ఆమె ప్రశ్నించారు. చంద్రబాబు, రాధాకృష్ణ కలిసి ప్రతిపక్ష నాయకుల కుటుంబ సభ్యులపై తప్పుడు రాతలు రాయడం సమాజానికి హానికరమని హెచ్చరించారు. రాధాకృష్ణ వ్యాఖ్యలను ఖండించాల్సింది పోయి, చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ వంటి నేతలు ట్వీట్ల ద్వారా వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందని ఆమె విమర్శించారు. మహిళల పట్ల కూటమి నేతలకు ఉన్న గౌరవం ఏపాటిదో ఈ ఘటనతో రాష్ట్ర ప్రజలకు అర్థమైందని ఎద్దేవా చేశారు. మహిళల మనోభావాలను దెబ్బ తీసినందుకు ఏబీఎన్ రాధాకృష్ణ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, ప్రభుత్వం ఆయనను వెంటనే అరెస్ట్ చేయాలని రెడ్డి శాంతి డిమాండ్ చేశారు.

## పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యాబోధన : ఎంఈవో 2



కంచిలి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : ప్రస్తుతం పాఠశాలలో పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యాబోధన చేయాలని కంచిలి మండల ఎంఈఓ 2 చిట్టిబాబు అన్నారు. మంగళవారం కంచిలి మండలం డీజీ పురం గ్రామంలో గల సాయి శ్రీ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జరిగిన యుకేజీ విద్యార్థుల స్నాతకోత్సవం లో కరస్పాండెంట్ కుప్పిలి వాసుదేవరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాట్లాడారు. చిన్నారుల ఆరోగ్యంపై, అలవాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులతో ప్రేమ తో మెలుగుతూ క్రమశిక్షణ నేర్పాలని అన్నారు. 2020 జాతీయ విద్యా విధానం మేరకు విద్యాబోధన సాగుతుందని చెప్పారు. కరస్పాండెంట్ వాసుదేవరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రేమను పెంచేందుకు విద్యపై మరింత మక్కువ చూపించేందుకు ప్రధాన ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు సీనియర్ ఉపాధ్యాయులు ప్రకాష్ మాస్టారు ఆర్బికే మాజీ అధ్యక్షులు లడ్డుకేశ్వరపాత్రో, మోటివేషనల్ స్పీకర్ గొనప కృష్ణారావు, లీడ్ జోనల్ మేనేజర్ కన్నబాబు చేతుల మీదుగా విద్యార్థులకు పట్టా ప్రధానోత్సవం జరిపారు.

## నెట్ వర్క్ సమస్య పరిష్కారం దిశగా ప్రత్యేక చర్యలు



కంచిలి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ బాబుల ఆదేశాల మేరకు టెలికాం అధికారులు పెద్ద శ్రీరాంపురం పంచాయతీలో నెట్‌వర్క్ సమస్య పరిష్కారం దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా అన్ని సర్వీస్ ప్రొవైడర్లైన జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్, ఐడియా, బిఎస్ఎన్ఎల్ అధికారులను సమన్వయం చేసి గ్రామ స్థాయిలో పరిశీలన నిర్వహించారు. పెద్ద శ్రీరాంపురం, చిన్న శ్రీరాంపురం, శమళ్ల పుట్టుగ, పర్రి పుట్టుగ, పర్రిపట్టుగ కాలనీ గ్రామాల్లో ప్రతి ప్రాంతంలో 10 చొప్పున మొత్తం 40 స్పాట్లలో ఇళ్ల లోపల కూడా నెట్‌వర్క్ ఫ్రీక్వెన్సీ మరియు సిగ్నల్ నాణ్యతను పరీక్షించారు. అదేవిధంగా స్థానిక ప్రజల అభిప్రాయాలను కూడా సేకరించి, సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి త్వరితగతిన పరిష్కారం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటారు.

## పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహావిష్కరణ



సంతబొమ్మాళి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : ఆరికవలస ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహా న్ని ప్రతిష్టించారు. దివంగత ద్రోణాద్రి పెంటయ్య లక్ష్మి జ్ఞాప కార్థం, వారి కుమారులు రామారావు, రమణమ్మ దంపతులు విగ్రహాన్ని పాఠశాలకు అందజేశారు. ఎంఈఓ చిన్నవాడు, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు లఖినాన వెంకటరమణ, మాజీ సర్పంచ్ గున్న దండాశి, విద్యా కమిటి చైర్మన్ కర్రెమ్మ ఉన్నారు.

## జగన్‌ను కలిసిన ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కడుబండి



శృంగవరపుకోట, ఏప్రిల్8, ప్రభాతవార్త : విజయవాడలోని తాడేపల్లిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు బుధవారం మర్యాద పూర్వ కంగా కలిశారు. నియోజకవర్గంలో గ్రామ కమిటీల డిజిటలైజేషన్ బూత్ స్థాయి ఏజెంట్లు నియమకం గురించి జగన్ మోహన్‌రెడ్డికి కడుబండి వివరించా రని, అలాగే నియోజకవర్గంలో ఉన్న పలు సమస్య లను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తుంది. సమస్యలను పరిష్కారించే వరకు ప్రజలకు అం డగా నిలుస్తూ పార్టీ తరుపున పోరాటాలు నిరసన లు వ్యక్తం చేయాలని జగన్ మాజీ ఎమ్మెల్యే కడుబండికు సూచించినట్లు సమాచారం.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



మెరకముడిదాం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : సోమలింగాపురం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 33/11కె. వి. ఊటపల్లి 11 కె.వి ఫీడర్, గర్భాం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న33/11కె. వి. బైరిపురం 11కె. వి. రూరల్ ఫీడర్‌లలో లైన్‌కి అడ్డు తగిలే చెట్లు కొమ్ములు నరికివేత కార్యక్రమం ఉన్న కారణం గా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ దిగువ పేర్కొ నబడిన గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పెద్దింటి త్రినాధ రావు తెలిపారు. ఈ కారణంగా ఊటపల్లి, శ్యామయ్య వలస, కొమ్మాని వలస, గాదెల మర్రివలస, బడ్నాయనవలస, శివందరవలస, ఎం పాలెం, ఎం రావివలస, రామయ్య వలస గ్రామాలకు, బైరిపురం ఫీడర్లో ఉన్న బుధ రాయవలస, కొత్త కర్ర, కొర్లాం, సిరియాల పేట, కుంచి గుమడాం , బిల్లలవలస, నరసయ్యపేట, గొట్టిపిల్లి గ్రామాల్లో ఉన్న సర్వీసులు అన్నింటికి విద్యుత్ నిలుపుదల చేయబడును.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన కిమిడి



గరివిడి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : గరివిడికి చెందిన బసవ తిరుమల రావు అనే దీర్ఘకాలిక రోగ గ్రస్థునకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 43 వేల 306 రూపాయల చెక్కుని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు బుధవారం పంపిణీ చేశారు. రోగి ఇంటికి నేరుగా వెళ్లి ఆయన చెక్కుని అందించి వ్యాధిగ్రస్తునికి భరోసా ఇచ్చారు. ఆయన కళ్లల్లో ఆనందాన్ని నింపారు. తిరుమల రావు కుటుంబం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి,చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకట రావు,దేశం నాయకులకు కృతజ్ఞతలు తెలుపు కున్నారు. గరివిడి పట్టణానికి చెందిన బసవ తిరుమల రావు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.ఆయనను ఆదుకునేందుకు గాను ముఖ్యమంత్రి సహాయ నిధి పైకాన్ని టిడిపి నాయకులు ,ఎమ్మెల్యే కళా చొరవతో మంజూరు చేయించారు. ఆ చెక్కుని రామ మల్లిక్ నాయుడు అందించి ఆ కుటుంబానికి ఆర్థిక చేయూత నిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టిడిపి అధ్యక్షుడు ఎస్.సురేష్,టిడిపి నాయకులు గొట్టిముక్కల సత్తిరాజు, సీరపు శ్రీను, మన్నెపురి సూర్యనారాయణ, ముదేల, తదితరులు పాల్గొన్నారు.

## పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పనులు కొనసాగించాలి



కొమరాడ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : పాత విధా నంలోనే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను నిర్వహించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కొమరాడ ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా సిపిఎం నాయకులు వాకాడ ఇందిర, కొల్లి సాంబ మూర్తి మాట్లాడుతూ ఉపాధి పనుల్లో ప్రవేశపెట్టిన ఫేస్ యాప్ అమలు చేయడం వల్ల పనులకు వెళ్లే వారి హాజరు పడక అనేక ఇబ్బందులకు గురువు తున్నారని తెలిపారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతం లో ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయన్నారు. వందల మందికి హాజరు పడడం లేదన్నారు. వెంటనే ఫేస్ యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన విబి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్ని పాత పద్ధతుల్లోనే అమలు చేయాలని కోరారు. సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని ,పని హక్కు గ్యారెంటీ ఉండాలని పనిచేసే చోట మౌలిక వసతులు మంచినీరు డెంటల్ పారా గుణపాము మౌలిక వసతులు కల్పించాలని అలాగే గ్రామ సభల ద్వారా పనులు గుర్తింపు చేయాలని, వేసవి అలెసెన్సస్ 40 కలిపి ఇవ్వాలని ,రెండు పూటలా పని రద్దు చేయాలని, మంచినీరు, మజ్జిగ ,మెడికల్ కిట్లు, టెంట్లు, మేట్లకు పది రూపాయలు ప్రోత్సాహం, పారా ,గునపం, తట్టకు మెంటెనెన్స్ కు రోజుకు పది రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ విధంగా గాని భవిష్యత్తులో కొనసాగితే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉపాధి కూలీలతో కలిసి ప పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు. అనంతరం ఏపీఓ కి వినతిపత్రం అందజేశారు.

## ఏపీటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులుగా జగన్నాథరావు, నెమ్మాది



గరివిడి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : గరివిడి మండల ఏపిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పి.జగన్నాథ రావు, నెమ్మాది వెంకట రమణ ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. గరివిడిలో నిర్వ హించిన ఎపిటీఎఫ్ సర్వ సభ్య సమా వేశంలో నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం గా జరిగింది. సంస్థ గౌరవాధ్యక్షులు డి.అప్పన్న, ఉపాధ్యక్షులుగా ఎం.రమేష్,ఎం.రమణ మూర్తి,అడిషనల్ కార్యదర్శిగా కె.ఈశ్వర రావు,కార్యదర్శిగా ఎం.సత్యం,ఏ.రామప్ప,వై జె.ప్రసాద్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా మీసాల వెంకట రమణ,ఏ.అప్పల రాజు లు వ్యవహరించారు. కాగా అమరావతి లో ఎపిటీఎఫ్ కార్యాలయ నిర్మాణానికి గాను గరివిడి మండల శాఖనుండి సేకరించిన 33 వేలు రూపాయలు నిధులని సంబంధిత ఎపిటీఎఫ్ రాష్ట్ర శాఖకు అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సమస్యలు పై మండల విద్యాశాఖాధికారి కి ఎపిటిఎఫ్ శాఖ వినతిపత్రం సమర్పించింది.

## ఇళ్లు కోల్పోయిన బాధితులను ప్రభుత్వమే ఆదుకోవాలి : బెల్లాన



చీపురుపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : చీపురుపల్లి పట్టణంలోని రైల్వే పట్టాలకు ఆనుకుని ఏళ్ల తరబడి ఇల్లు నిర్మించుకుని జీవిస్తున్న వందలాది కుటుంబాలు చీపురుపల్లిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మూడవ రైల్వే లైన్ కారణంగా పిల్లను కోల్పోయే పరిస్థితి నెలకొంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం నాడు రిక్షా కాలనీకి చెందిన పలువురు స్థానికులు కాలనీలో రైల్వే అధికారులు చేపట్టిన సర్వే పైన ఆందోళన వ్యక్తం చేస్తూ మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో రిక్షా కాలనీవాసులతో స్థానిక తాసిల్దార్ కార్యాలయం చేరుకొని మూడవ రైల్వే లైను ఏర్పాటు కారణంగా గృహాలను కోల్పోతున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అదే విధముగా రిక్షా కాలనీలో ఎంతమందికి నష్టం కలగనున్నదో అంచనా ఏసి ప్రభుత్వం నుంచి నష్టపరిహార విప్పించాలని కోరారు. ఈ మేరకు తాసిల్దార్ డి ధర్మరాజు స్పందిస్తూ సర్వేల తాలూకా పూర్తి నివేదిక అందిన తర్వాత ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, బాధితుల నష్టాల వివరాలను ప్రభుత్వానికి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## జనగణనపై సిబ్బందికి శిక్షణ తరగతులు



మక్కువ, ఏప్రిల్ 8, ప్రభాత వార్త: ఈ ఏడాది మే నెల నుండి ప్రారంభం కానున్న జనగణనపై మండలంలో 102 మంది ఎన్యూమరేటర్స్, 18 మంది సూపర్వై జర్స్‌కు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం నుండి మూడు బ్యాచులుగా మూడు రోజులు శిక్షణా కార్యక్రమాలు ఉంటాయని తహసిల్దార్ భరత్ కుమార్ వెల్లడించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు ఎంతో మేలు : మంత్రి



సాలూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : రాష్ట్ర పేదప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఎంతో భరోసాను కల్పిస్తుం దని రాష్ట్ర మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు. బుధవారం మంత్రి క్యాంప్ కార్యాల యం వద్ద సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మం జూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా టౌన్, రూరల్‌కు సంబంధించిన ఆనారోగ్య సమస్యలతో భాదపడుతున్న లబ్ధిదారులకు సీఎం సహనిధి ద్వారా సుమారు 9లక్షల 87వేల 512 రూపాయల చెక్కులను సంధ్యారాణి చేతులు మీదుగా అందజేశారు.అనంతరం మాట్లాడుతు పేదల కష్టకాలంలో ధైర్యాన్నిస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకోవడం కూటమి ప్రభుత్వం భాద్యతని మంత్రి క్లారిటీ ఇచ్చారు.అలాగే చిక్కులు అందుకున్న లబ్ధిదారుల కుటుంబ సభ్యులు సీఎం చంద్రబాబుకు అలాగే రాష్ట్ర మంత్రి సంధ్యారాణికి కృతజ్ఞతలు తెలియజేశారు.టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ నిమ్మాది.చిట్టీ, హర్షవర్ధన్, కిలారి రవి, తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన ధరలతో ప్రజల ఆందోళన : జడ్పీటీసీ శిరీష



చీపురుపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : రాష్ట్రంలో పెరుగుతున్న నిత్యావసర ధరలు చూస్తే ప్రజలు గుండెలు గుబెల్ మంటున్నాయి అని చీపురుపల్లి జడ్పిటిసి వలి రెడ్డి శిరీష ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నాడు ఆమె కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాలనలో సామాన్యులు బ్రతికే పరిస్థితి లేదని చీపురుపల్లి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన లో సామాన్యులు ఆర్థిక పరిస్థితి దుర్భరంగా తయారు అయ్యింది అని అన్నారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి అని వంట నూనె డబ్బాకి 400 నుంచి 500 రూపాయలు పెరిగింది అని, బియ్యం 25 కేజీ ల బస్తా మీద 150 రూపాయలు పెరిగింది అని, కారం 80 రూపాయలు, ధనియాలు, కందిపప్పు, వేరుశెనగలు, మినపప్పు అన్ని వస్తువులు కూడా ధరలు పెరిగి సామాన్యుడు నడ్డి విరిచే పరిస్థితి ఈ ప్రభుత్వంలో జరుగుతుంది అన్నారు. వంట గ్యాస్ మీద కూడా 60 రూపాయలు పెంచేసిన కేంద్రం ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నిత్యం అమరావతి రాజధాని కోసం తప్ప రాష్ట్ర ప్రజలకోసం ఆలోచించే పరిస్థితి లేదని అన్నారు. అవసరం వున్న లేకున్న జగన్మోహన్ రెడ్డి ని విమర్శలు చెయ్యడం తప్ప ప్రజలకోసం ఆలోచన లేదు అని నిత్యావసర సరకులు ధరలు ఆకాశాన్ని అంటుతుంటే సామాన్య, మధ్యతరగతి ప్రజలు బ్రతకడానికే ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఈ ప్రభుత్వం లో వుంది అని అన్నారు. ఒక వైపు ధరలు ఆకాశాన్ని అంటుతుంటే మరొక వైపు ప్రజలు తింటున్న నిత్యావసర సరుకులు, పాలు, ప్రతి దాంట్లో కూడా కల్తీ జరుగుతుంది అని, దీని వలన క్యాన్సర్, అల్సర్ లాంటి ఇతర జబ్బులు భారిన ప్రజలు పడుతున్నారు అని ప్రభుత్వం అసలు పాలన గాలికి వదిలేసింది అని ఆరోపించారు. ఎంతసేపు జగన్మోహన్ రెడ్డి ని విమర్శలు చెయ్యడానికే ప్రాధన్యత ఇస్తున్నారు తప్ప రాష్ట్రంలో వున్న సమస్యలు మీద ద్రుష్టి పెట్టడం లేదు అని రాష్ట్రంలో రెడీక్ప్ రాజ్యాంగం లో ఆడపిల్లలు పట్టపగలు కూడా స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదు అని చిన్న పిల్లలు అని చూడకుండా హత్యాచారాలు జరుగతున్నాయి అని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పటి భీహార్ కన్నా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆడపిల్లలు మీద, మహిళలు మీద దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయాయి అని కొంతమంది పోలీస్ లు రాష్ట్రంలో అధికారపార్టీ కి తొత్తులుగా మారారు అని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయి అని అన్నారు .నడి రోడ్డు మీద ఒక మహిళను పోలీస్ లు ఉంటుండగానే ఇష్టం వచ్చినట్టు కొడుతున్నారు అని చివరికి పోలీస్ ల దగ్గర లాటీ కర్ర కూడా లాక్కొని ఆ మహిళను కొట్టిన దృశ్యాలు రాష్ట్ర ప్రజలు అందరూ చూసారు అని ప్రజలు అన్ని గమనిస్తున్నారు అని అన్నారు. తెలుగుదేశం కూటమి పాలకులకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా వున్నారు అని జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష హెచ్చరించారు.

## పాత కేసుల్లో పట్టుబడిన మద్యం బాటిల్స్ ధ్వంస : ఎక్సైజ్ సీఐ



సాలూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : సాలూరు పట్టణ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఇదివరకు నమోదు చేసిన కేసులలో 37 మంది పాత ముద్దాయిలను తహసీల్దార్ ఎం.సురేష్ ముందు హాజరుపరచి బైండోవర్ చేసామని ఎక్సైస్ సీఐ దాస్ బుధవారం తెలిపారు.అలాగే జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరెంటండెంట్ సంతోష్ కుమార్ ఇంకా ఈఎస్టీఎఫ్ టీం అలాగే బిఎంపిపి,ఎక్సైజ్ స్టేషన్ టీం ఆధ్వర్యంలో టౌన్ లో ఉన్న ఎరుకుల వీధిలో రైడ్ చేసామని ఒక కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు.అంతేకాకుండా పాత 18 బెల్ట్ కేసుల్లో ఉన్న 95 మద్యం బాటిల్ స్టేషన్ ఆవరణలో ధ్వంసం చేయడం జరిగిందని క్లారిటీ ఇచ్చారు.ఎక్సైజ్ ఎస్.ఐ రవిప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## వరి గడ్డి కుప్పలు దగ్ధం



దత్తిరాజేరు, ఏప్రిల్ 8, ప్రభాత వార్త : మండలంలోని ఎం లింగాలవలస గ్రామంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల మూడు వరి గడ్డి కుప్పలు దద్దమ్మయ్యాయి బుధవారం సాయంత్రం అకాల వర్షం మరియుఈదురు గాలులకు కరెంటు వైర్లు ఒకదానికొకటి కలిసి నిప్పులు రావడంతో కిందనే ఉన్న కిలారి నాగ కిల్లారి రామారావు సింగారపు కన్నయ్య తాలూకా గడ్డి కుప్పలు కాలి బూడిద అయ్యాయి జరిగిన సంఘటన స్థలానికి గ్రామస్తులు చేరి మంటలు వ్యాపించకుండా గజపతినగరం అగ్నిమాపక కేంద్రానికి సమాచారాన్ని చేరవేశారు వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలును అదుపు చేశారు ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ఈ సంఘటన వల్ల పాడిపశువులకు దాచుకున్న గడ్డి మొత్తం ఖాళీ పోవడంతో రైతులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని వారికి నష్ట పరిహారం అందించాలని టిడిపి నాయకుడు మోహన్ తెలిపారు.

## ముప్పై ఏళ్లలో లేని అభివృద్ధి ... ఈ ఐదేళ్లలో చేశాం



గత ముప్పై ఏళ్లుగా లేని అభివృద్ధి ఈ ఐదేళ్ళలో చేసాము చింతల రామకృష్ణ

రామభద్రపురం, ఏప్రిల్8 (ప్రభాత వార్త): స్థానిక మేజర్ పంచాయతీ రామభద్రపురంలో గత ముప్పై ఏళ్లగా జరగని అభివృద్ధిని ఈ ఐదేళ్ళలో చేసామని స్థానిక పంచాయతీ ఉప సర్పంచ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామక్రిష్ణ అన్నారు.బుధవారం ఉదయం స్థానిక రైతు సేవా కేంద్రం వద్ద జరిగిన పంచాయతీ పాలకవర్గం పదవీ విరమణ సత్కార సభలో ఆయన మాట్లాడుతూ రోజురోజుకి పట్టణ వాతావరణం సంతరించుకుంటున్న మేజర్ పంచాయతీలో మౌళిక వసతులు త్రాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇచ్చి పని చేసామని, గత ముప్పై ఏళ్ళలో ఎంత అభివృద్ధి జరిగిందో అంతకు మించి 20212026లో మా పాలకవర్గం అభివృద్ధి చేసి చూపించామని తెలిపారు. నిరంతరం ప్రజల సేవకు పని చేస్తునే స్థానిక శాషనసభ్యుడు బేబీనాయన,అధికారులు సహకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసామని అన్నారు.అంతర్రాష్ట్ర కూరగాయల మార్కెట్ అభివృద్ధి, రహదారుల నిర్మాణం, స్మశాన వాటికల అభివృద్ధితో పాటు గ్రామంలో నిరంతరం విద్యుత్ వీది దీపాల నిర్వహణ చేపట్టామని అన్నారు.పారిశుధ్య నిర్వహణపై ద్రుష్టి పెట్టి సర్పంచ్, వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది కలసికట్టుగా పని చేసామని అందరికీ ధన్యవాదములు తెలిపారు.ముఖ్య అతిధిగా హాజరైన డివిజనల్ పంచాయతీ అధికారి పెద్దింటి కిరణ్ కుమార్ మాట్లాడుతూ సర్పంచ్,పాలకవర్గం రామక్రిష్ణ నాయకత్వంలో ఏకతాటిపై పంచాయతీని అభివృద్ధి చేసారని, ఆర్థిక వనరులు లోటు ఉన్నా శాషనసభ్యుని సహకారంతో ఎంతో అభివృద్ధి చేసారని కొనియాడారు. ఇంటి పన్నులు వసూల్లకు అధికారులకు సహకరిస్తూ ప్రజలకు, మాకు సమస్యలు లేకుండా సమన్వయంతో పనిచేసారని అన్నారు. సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు మాట్లాడుతూ సామాన్య పూల దుకాణంలో బొకేలు కట్టుకుని జీవించే నన్ను బొకేలు అందుకున్న స్థాయికి తీసుకొని వెళ్ళి మేజర్ పంచాయతీ సర్పంచ్ చేయడమే కాకుండా ఈ ఐదేళ్ల నా వెన్నంటి ఉండి అభివృద్ధి కార్యక్రమాల్లో నాకు సహకరించిన రామక్రిష్ణకు, వార్డ్ సభ్యులకు, ధికారులకు, పంచాయతీ సిబ్బందికి,గ్రామ పెద్దలకు,తన ఉన్నతికి సహకరించిన తండ్రి సమానులు వసంతుల సన్యాసినాయుడుకు క్రుతజ్ఞతలు తెలిపారు.స్థానిక పెద్దలు మండల పార్టీ కార్యదర్శి చింతల చిన్నమ్మతల్లి, తూముల దాలెయ్య, నల్ల భాస్కరరావు, నడిపల్లి నాగు మాట్లాడిన ఈ కార్యక్రమంలో యమ్పీడీఓ యమ్ రత్నం, డిప్యూటీ యమ్పీడీఓ నాగతులసి, ప్రత్యేకాధికారి ఏఈ ప్రసన్నకుమార్, ఈఓ విశ్వనాధం, విశ్రాంత ఈఓ సూరిబాబు, గ్రామ పెద్దలు కనిమెరక వెంకటి, కనిమెరక నాగేశ్వరరావు, మూడడ్ల క్రిష్ణ, గనివాడ సత్యం, పొట్టా రామారావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్ హాజరైన వార్డు సభ్యులను పట్టు వస్త్రాలు బహూకరిస్తూ ఘనంగా సత్కరించారు.

## శిక్షణ పూర్తి చేసుకున్న లెఫ్టినెంట్ డాక్టర్ సతీష్



నెల్లిమర్ల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : మహారా ష్ట్రలోని కాంప్టీలో ఇటీవల నిర్వహించిన ఎన్.సి.సి. ఆఫీసర్ల శిక్షణలో లెఫ్టినెంట్ డాక్టర్ ఎ.సతీష్ మూడు నెలల శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఇక్కడి సెంచూరియన్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి.ఎన్.రావు ఆయనను బుధవారం అభినందించారు. దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన మిలటరీ శిక్షణ కేంద్రం కాంప్టీలో శిక్షణ పొం దడం ఆనందంగా ఉందని డాక్టర్ సతీష్ అన్నారు. కాగా, ఈ శిక్షణలో ఆయనకు అసెస్మెంట్ సెల్ నుంచి ఒకటి, ఎన్.సి.సి. బెటాలియన్ నుంచి మరో ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మహంతి అభినందించారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు పోరాటం కొనసాగిద్దాం




నెల్లిమర్ల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోర్టులు రద్దు అయ్యే వరకు పోరాటం కొన సాగించుదామని నెల్లిమర్ల జూట్ మిల్ ఐ ఎఫ్ టి యు యూనియన్ అధ్యక్షుడు నామాల తిరుపతిరావు పిలుపునిచ్చారు. బ్రిటీష్ పరిపాలనా కాలంలో కామ్రేడ్ భగత్ సింగ్, బటుకేశ్వర దత్ అప్పటి కార్మిక వ్యతిరేక వాణిజ్య వివాద బిల్లును నిరసిస్తూ సెంట్రల్ అసెంబ్లీలో పొగ బాంబు విసిరి భారత శ్రామిక ప్రజల పక్షాన తమ గళాన్ని విప్పారని ఆయన వివరించారు. బ్రిటిష్ పాలకుల కార్మిక వ్యతిరేక, పౌర ప్రజాస్వామిక హక్కుల వ్యతిరేక స్వభావాన్ని లోకానికి వెల్లడించారన్నారు. నెల్లిమర్ల జ్యూట్ మిల్లు ప్రధాన గేటు వద్ద నుంచి బుధవా రం కార్మికుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు తిరుపతిరావు మాట్లాడారు. భగత్‌సింగ్, దత్ చర్య అనేక ఉద్యమాలకు ప్రేరణగా నిలిచిందన్నారు. దోపిడి వర్గాలను ఆ మేరకు ఆ చర్య నిలువరించిందని తెలిపారు. అధికార మార్పిడి తర్వాత జరిగిన చట్టాల రూపకల్పనలో కార్మిక అనుకూల వైఖరులను చేపట్టే ప్రభావాన్ని ఆ ఘటన పడవేసిందని.కానీ నేటి భారత పాలకులు బ్రిటీష్ వలస పాలకుల దారిలోనే నడుస్తూ దేశ సంపదను, శ్రమశక్తిని కారుచౌకగా అనేక దేశాలకు చెందిన కార్పొరేట్ శక్తులకు, దేశంలోని బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టడానికి నాలుగు లేబర్ కోడ్లు అమలులోకి తెచ్చారని తిరుపతిరావు విమర్శించారు. అవి కార్మిక వర్గ హక్కులను సంపూర్ణంగా కాలరాయనున్నాయని వివరించారు. ఆనాడు కామ్రేడ్ భగత్ సింగ్, బటుకేశ్వర్ దత్ లు ఏ స్ఫూర్తితో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారో, అదే స్ఫూర్తితో లేబర్ కోడ్లు రద్దయ్యే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రతినబూనమని జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు నెల్లిమర్ల కార్మికులు ప్రతిజ్ఞ చేశారు. ఇందులో భాగంగా నెల్లిమర్ల ఐఎఫ్‌టియు కార్మిక సంఘం జూట్ మిల్లు వద్ద కార్మికులతో బుధవారం సమావేశం నిర్వహించి కార్మికులతో ప్రతిజ్ఞ చేయించింది. తిరుపతి రావుతో పాటు ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కాళ్ళ అప్పలసూరి, ప్రధాన కార్యదర్శి అప్పలనాయుడు, తదితరులు మాట్లాడారు.

## ఉపాధి పనుల్లో వ్యక్తిగత పనులకు ప్రోత్సాహం : ఎంపీడీవో



మెరకముడిదాం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో హార్టికల్చర్,ఫారం ఫాండ్స్, కంపోస్ట్ పిట్స్ వంటి వ్యక్తిగత పనులకు ప్రభుత్వం ప్రోత్సా హం కల్పిస్తుందని ఎంపీడీవో జి. భాస్కరరావు తెలిపారు. వీటిపై సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా పనులు గుర్తించి వేగవంతం చేయాలని తెలిపారు. ఉపాధి హామీ పనుల్లో సమయపాలన పాటించాలని ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని రెండు పూటల పని చేపడుతున్నట్లు, ఉదయం 5.30 గంటల నుండి 10 గంటల వరకు మధ్యాహ్నం 3.30 నుండి 6:00 వరకు పనులు చేపట్టాలని తెలిపారు. బుధవారం భీమవరంలో 9.55 లక్షల అంచనా విలువ కలిగిన కంసాలి చెరువును పర్యవేక్షించారు. 52 మంది వేతనదారులు హాజరయ్యారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి



నెల్లిమర్ల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో ముందుండాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకులు సువ్వాడ రవి శేఖర్ అన్నారు. నెల్లిమర్లనగర్ పంచాయతీ తెలుగు యువత అధ్యక్షుడు బైరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి జన్మదినోత్సవ వేడుకలు బుధవారం రాత్రి నెల్లిమర్లలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళ్యాణ్ చక్రవర్తి తో పాటు పార్టీ నాయకులు వేడుకల నిర్వహించారు. ఈ సందర్భంగా రవి శేఖర్, పార్టీ నాయ కులు కళ్యాణ్ చక్రవర్తికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రవి శేఖర్ మాట్లాడుతూ కళ్యాణ్ చక్రవర్తి సౌమ్యుడని, పార్టీలో కార్యకర్త స్థానం నుంచి నాయకుడు స్థానానికి ఎదిగారని అన్నారు. ప్రజా సమస్య పరిష్కారం విషయంలో మరింత చురుకుగా వ్యవహరించి ప్రజలకు భరోసాగా నిలవాలని, రాజకీయ రంగంలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు లెంక అప్పలనాయుడుతో పాటు డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు, సీనియర్ నాయకులు గేదెల రాజారావు, అవనాపు సత్యనారాయణ, అట్టాడ శ్రీధర్ (బుజ్జి) గురాన చక్రధర్, తాడ్డి సత్యనారాయణ, కాళ్ల రాజశేఖర్, నల్లం శ్రీనివాసరావు, పంచాది కిరణ్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యకర్తల శిక్షణ తరగుతులు



గరుగుబిల్లి ,ఏప్రిల్ 8 ప్రభాతవార్త : తోటపల్లి జట్టు ట్రస్ట్ ప్రాంగణంలో కురుపాం, సాలూరు, మక్కువ, పాచిపెంట మండలాలకు చెందిన ప్రకృతి వ్యవసాయ కార్యకర్తల మూడు రోజులు శిక్షణ కార్యక్రమంలో భాగంగా 3 వ రోజు ముగింపు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన అన్ని విషయాలు సొంతంగా కార్యకర్తలు పాటిస్తూ తమకు సంబంధించిన రైతులతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి రైతుకు వ్యవసాయ ప్రణాళిక తయారు చేయాలని సూచించడం జరిగినది. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా రైతులు క్షేత్రాలలో వివిధ రకాల పంటల నమూనాలు, ఆరుతడి పంటలు మొదలగునవి వేసుకోవడం వలన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. ప్రశాంత మహాసముద్రంలో నీటి ఉష్ణోగ్రతలు పెరగడం వలన ప్రపంచ వాతావరణంలో మార్పులు రావడం ను ఎల్ నినో అంటారని, ఈ ఎల్ నినో ప్రభావం వలన వర్షపాతం తగ్గుతుందని ,కరువు పరిస్థితులు పెరుగుతాయని, ఉష్ణోగ్రతలు పెరుగుతాయని, పంటల దిగుబడులు తగ్గుతాయన్నారు. ఎల్ నినో ప్రభావం వలన రైతులు పండించే క్షేత్రాలలో నీటి కొరత ఏర్పడుతుందని, మొలకశాతం తగ్గుతుందని, పంట నష్టం సంభవిస్తుందని దిగుబడులు తగ్గుతాయి అన్నారు. పై సమస్యలు పరిష్కారానికి రైతులు తప్పనిసరిగా తక్కువ నీరు అవసరం ఉన్న పంటలు వేసుకోవాలని, మిశ్రమ పంటలు వేసుకోవాలని,పూర్తి స్థాయిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని, విత్తన గుళికలు వేసుకోవాలని, ప్రతి రైతు తప్పనిసరిగా పీఎండిఎస్ నవధాన్యాలను ఒక ఎకరాకు 15 నుంచి 20 కేజీలు అన్ని రకాల విత్తనాల మిశ్రమం వేయడం వలన భూమి సారవంతం చెంది పంటలకు కావలసిన అన్ని రకాల సూక్ష్మ ,స్థూల పోషకాలు సమృద్ధిగా లభించడం వలన అధిక దిగుబడులు సాధించడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని రైతులందరూ రైతు సేవా కేంద్రాలను, బయో రీసెర్చ్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవడం వలన ఆర్థిక అభివృద్ధి సాధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అడిషనల్ దీశిలీ శి. ప్రవీణ్ కుమార్ , ఎన్ ఎఫ్ ఏ లు ద్రి. శారద, బి అన్న పూర్ణ , గణేష్ చంద్ర , శ్రీరామ్ సిబ్బంది పాల్గొన్నారు

